

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు ఆదివారం 26 నవంబర్ 2023 www.navatelangana.com

- ప్రచారాన్ని ముమ్మరం చేసిన పార్టీలు
- రంగాల వారీగా సమావేశాలు
- ప్రతి ఒక్కరిని కలిసి ఓటు అభ్యర్థన
- బిజీ బిజీగా గడుపుతున్న అభ్యర్థులు
- చివరి అంకెనుగా రోడ్ షోలకు ప్లాన్

మిగిలింది మూడు రోజులే...

అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఇంకా మూడు రోజులే గడువు మిగిలింది. ప్రచారపర్వం చివరి అంకానికి చేరడంతో పార్టీల అభ్యర్థులు ప్రచారాలు ముమ్మరం చేశారు. నియోజకవర్గాన్ని ఓసారి చుట్టేసిన అభ్యర్థులు మరోమారు ఓటర్లను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కర్నీ కలిసి ఓటు వేయాలని అభ్యర్థన చేస్తున్నారు. కలవలేకపోయిన ఓటర్లను గంప గుత్తగా కలిసేందుకు రంగాల వారీగా సమావేశాలు పెట్టి ప్రచారం చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రచారాలతో హోరెత్తుతున్నాయి. ప్రతి ఊరు వాడలలో ద్వితీయ శ్రేణి నాయకులు ,కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలిసి ఓటు వేయాలంటూ వేడుకుంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతి ఊర్లోనూ, వాడలో ఆయా పార్టీల ప్రచారాలు, మైకులు, సభలు సమావేశాలతో మార్మోగిపోతున్నాయి.



నవతెలంగాణ- మిర్యాలగూడ

పోలింగ్కు సమయం దగ్గర పడుతున్న కొద్ది ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోజురోజుకు రాజకీయ సమీకరణాలు మారిపోతున్నారు. నిన్నటి మొన్నటి వరకు అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ గాలివీయగా ప్రస్తుతం దాని గ్రాఫ్ పడిపోతున్నట్టు కనిపిస్తుంది. ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీలు పోటీ చేస్తున్న నల్గొండ మిర్యాలగూడ, నకిరేకల్ ,భువనగిరి, కోదాడ ,హుజూర్ణగర్ నియోజకవర్గాలలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ లకే టికెట్ ఇవ్వడంతో సహజంగా వారిపట్ల ప్రజల వ్యతిరేకత నెలకొంది. ఆ వ్యతిరేకత రోజు రోజు పెరగడంతో పాటు చివరి రోజున డబ్బులు ఇచ్చి ఓటును కొనే పరిస్థితి జరిగితే కొంత మెరుకు రాజకీయ సమీకరణాలు మారుతాయి. ఇది ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటమిలపై ప్రభావం చూపి అవకాశం కనిపిస్తుంది. ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెల్లడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. పోటీలో ఉన్న అభ్యర్థుల పనితీరులను పరిగణలోకి తీసుకొని ఎక్కువ శాతం ఓటర్లు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల వైపు మొగ్గు చూపే అవకాశం కల్పిస్తుంది. మిర్యాలగూడ తో పాటు మరికొన్ని స్థానాల్లో కమ్యూనిస్టు పార్టీలు గెలిచే పరిస్థితి వరకు వచ్చింది మరికొన్ని నియోజకవర్గాలలో అభ్యర్థుల భవితాన్ని తలకిందులు చేసే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.

అన్ని పార్టీలకు ప్రచారకులు వాళ్లే

ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఆయా గ్రామాల్లో వార్డుల చెందిన జనాలే ప్రచారకులుగా మారారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు ప్రచారాలు చేస్తూ వారిచ్చే కొద్ది గొప్ప డబ్బుతో కుటుంబాల చిన్న చిన్న ఖర్చులను వెళ్లదీసుకుంటు న్నారు. ఆయా పార్టీల అగ్ర నాయకులు ప్రచారానికి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. వేలాది మంది జన సమీకరణ చేసి బహిరంగ సభలు సమావేశాలు నిర్వహిస్తూ విజయవంతం చేసుకుంటున్నారు. అన్ని పార్టీలకు ఆ జనాలే వెళ్లి అందరు అభ్యర్థులను సంతోషపరచుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో మహిళలకు రూ.200

▸ మిగతా 7లో...



ఓట్ల పండగకాదు.... ఐదేండ్ల భవిష్యత్తు

- గ్యారెంటీ లేని కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి
- కాంగ్రెస్, బీజేపీ డకౌట్ ఖాయం
- ఖాళీ కుర్చీలతో కాంగ్రెస్, బీజేపీ మీటింగ్లు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఎన్నికలంటే ఓట్ల పండుగ కాదని.. మన ఐదేళ్ల భవిష్యత్తు అని మంత్రి హరీశ్రావు అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను చూసి మోసపోవద్దన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలేరు యోజకవర్గం అభ్యర్థి గొంగడి సునీత మద్దతుగా యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు, మోటార్లకు మీటర్లు తప్పవన్నారు. గ్యారెంటీ లేని స్కీంలతో కర్ణాటక మంత్రిని నమ్ముకున్న కాంగ్రెస్కు తెలంగాణలలో ఓటర్ దెబ్బకు దిమ్మతిరగాల్సిందేన్నారు.అవగాహన లేని ఉత్తి తుపాకి రాముడు రేవంత్ రెడ్డి అన్నారు. జాడ లేని రాహుల్ గాంధీ జాడ లేకుండా ప్రియాంక గాంధీ ఢిల్లీలో ఉందని. గతిలేని సంసారం నడపొచ్చు గాని శతి లేని సంసారం నడపడం కష్టమన్నారు. రైతులు జోలికొస్తే ఊరుకునే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్కు రైతులంటే ఎంతో ప్రేమని అన్నారు. కాంగ్రెస్ అంటే కరుగుతే ఆగం ఆగమయితారు. కాంగ్రెస్ పుట్టుక పురాణం తెలియనిది కాదు, ఆలేరు నియోజవర్గంలో ఐటీ పరిశ్రమ కంపెనీలు తెచ్చే బాధ్యత నాదని అన్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కేసీఆర్ అద్భుతంగా కట్టాడన్నారు. రిస్క్ వద్దని కారుకు ఓటు గుద్దాలన్నారు బోరు మోటర్లు

▸ మిగతా 7లో..

ఈవీఎంల పనితీరు పట్ల అవగాహన పొందాలి

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కే జెండగే



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈవీఎం యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే పోలింగ్ అధికారులకు సూచించారు. శనివారం భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి వెన్నెల ఇంజనీరింగ్ కాలేజీలో, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి రాయగిరిలోని విద్యాజ్యోతి హైస్కూలులో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా నిర్వహించిన రెండవ విడత శిక్షణా కార్యక్రమాలలో ఆయన మాట్లాడారు. ఈ నెల 29 తేదీన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్, ఫామ్స్, ఈవీఎం యంత్రాలను తీసుకోవాలన్నారు. ఈవీఎంల యంత్రాల సీల్ ట్యాగ్స్, వివిప్యాట్లలో పేపర్ లోడ్, అడ్రసు ట్యాగ్స్ సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తరువాత పోలిగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. 30వ తేదీ పోలింగ్ రోజు ఉదయమే పోలింగ్ కు 90 నిమిషాల ముందు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంటును మాత్రమే అనుమతించాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీలో పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. తపూర్తి అప్రమత్తతతో విధులు పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమాలలో భువనగిరి రిటర్నింగ్ అధికారి పి. అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల మనిషిగా నన్ను ఆదరించండి

- ప్రచారంలో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంగా పనిచేస్తున్నానని ప్రజల మనిషిగా నన్ను గుర్తించి ఆదరించి అసెంబ్లీకి పంపాలని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు శనివారం మండలంలోని గూగులోతు తండా, మైసమ్మ కుంట, వాటర్ ట్యాంక్ తండా, చిల్లాపురం, కుంట కింద తండా, ఐలపురం, వేంకటాద్రి పాలెం, లంచ్ వేంకటాద్రి పాలెం, లావుడి తండా, తుంగపహాడ్, జప్తి వీరప్ప గూడెం, బల్లు నాయక్ తండా అన్నారం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఎత్తున ఎదురొచ్చి హారతులు పూలదండలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నానని ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. పనిచేసే నాయకుని ఎన్నుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారని ఎన్నికల్లో సునామీల తీర్పు రాబోతుందని చెప్పారు. తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఇప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థి తాను అభివృద్ధి చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాడని విమర్శించారు. సేవ ముసుగులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రజలను మోసం



చేసినందుకు చూస్తున్నాడని వార్డును అభివృద్ధి చేయని నాయకుడు ఎమ్మెల్యేగా ఏం పని చేస్తాడని విమర్శించారు. డబ్బు బలంతో గెలవాలని చూస్తున్న నాయకులను ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ధన బలం ముందు ప్రజాబలం గెలుస్తుందని చెప్పారు తన గెలుపును ఎవరు ఆపలేరని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తానని ప్రభుత్వ మెడలు వంచి నియోజవర్గ అభివృద్ధి కోసం పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్,మంగారెడ్డి, బాబునాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ 2
ఆదివారం నవంబర్ 26, 2023 www.navatelangana.com

రాజ్యాంగ విలువల పరిరక్షణ విద్యార్థుల బాధ్యత

స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం

- ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం - రాజ్యాంగ విలువల పరిరక్షణ విద్యార్థుల బాధ్యత. అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఉపకులపతి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అధ్యయనం చేసి రాజ్యాంగ విలువలను సమాజానికి అందించాలని అన్నారు. భిన్న సంస్కృతుల భిన్న జాతుల అసంఖ్యాక ప్రజానీకానికి ఆమోదయోగ్యమైన సమ్మిళిత సమాజానికి పునాది రాజ్యాంగం అన్నారు.అనంతరం విద్యార్థులచే రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి, హాస్టల్స్ డైరెక్టర్ డా ప్రేమ్ సాగర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా వగ్గు సైదులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.సైన్స్ కళాశాల వేదికగా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా అన్నపూర్ణ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అన్నపూర్ణ రాజ్యాంగం యొక్క విశిష్టతలను విద్యార్థులకు వివరించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డా ప్రశాంతి డా కళ్యాణి డా జ్యోతి డా శ్రీధర్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బండ వృత్తిదారుల మద్దతు రంగన్నకే

నవతెలంగాణ-మిర్యాలగూడ



సబ్బండ వృత్తిదారులకు పద్దతు సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కేనని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెవుగోని సీతారాములు చేతివృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి మురళి తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గీత నేత మత్స్య, గొర్రెల కాపరుల సంఘం మేదరి కంసాలి కంచరి సమస్త వృత్తిదారుల సమావేశం ఈ నెల 26న మండలంలోని యాద్గారిపల్లి ఎస్ ఎన్ డి ఫంక్షన్ హాల్ లో చేతివృత్తిదారులంతా కలిసి రంగన్నకు మద్దతు తెలుపటం కోసం పెద్ద సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వృత్తిదారులంతా గ్రామ గ్రామం నుంచి తరలివచ్చి ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపించాలన్నారు వృత్తిదారుల సమస్యలను ప్రతిబింబించే విధంగా జూలకంటి రంగారెడ్డి మాత్రమే వృత్తిదారుల సమస్యల పట్ల సమగ్రమైన అవగాహన కలిగిన వ్యక్తిగా వృత్తిదారులు భావించి మా సంపూర్ణ మద్దతు రంగన్నకే ఇస్తున్నామని తెలిపారు. గ్రామ గ్రామాం నుండి 19 రకాల చేతి వృత్తిదారులు హాజరై తమ సంఘీభావం, మద్దతు తెలుపనున్నట్లు తెలిపారు.. జూలకంటి రంగన్నను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు గోపనబోయిన వెంకన్న, రజక, వృత్తిదారుల జిల్లా కార్యదర్శి పొదిల్ల శ్రీనువాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే రంగన్నను గెలిపించండి

- సిహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-దామరచర్ల



రైతాంగ ఉద్యోగ కార్మిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే బీఎస్పీ బలపరిచిన సీపీఐ(ఎం) మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దామరచర్ల మండల కేంద్రంలోని యాదవ బజార్ లో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ ఉద్యోగ కార్మిక ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ,మతోన్మాద బిజెపి,అవకాశవాద బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు బైరం దయానంద్, పాక గోపి, బీఎస్పీ మండల అధ్యక్షులు బైరం సైదులు, ప్రజా సంఘాల నాయకులు బాలకృష్ణ,బి సైదులు,పి నవీన్, బి విద్యాసాగర్, స్వాతి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు తెచ్చింది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ కోసం తన మంత్రి పదవినే రాజీనామా చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆనాడు బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు కు ఇక్కడికి తెచ్చింది కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఅని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంపేర్కొన్నారు శనివారంమండల పరిధిలోని బ్రాహ్మణవెల్లంల గ్రామంలో శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని కోమటిరెడ్డి అనిల్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ :తెలంగాణ కోసం తన మంత్రి పదవినే రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి మన కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభివృద్ధి కోసమే పార్టీ మారిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒక గుంటకు కూడ బ్రాహ్మణవెల్లంల నీరు ఎందుకు అందిచలేదన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు డబుల్ బెడ్ ఇండ్లులను ఈ గ్రామంలో 150 పూర్తి చేశాం, కానీ ఈ 5 సంవత్సరంలో కనీసం వాటిని పంపకం చేయాలేదన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే అన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

సుత్తి కొడవ నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, గట్టుపల్ టౌన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలను డబ్బు బలంతో రోజుకొక పార్టీ మారే అభ్యర్థులను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, సీనియర్ నాయకులు ఎండి రబ్బాని,పసుపుల చెన్నయ్య,పెద్దగాని నరసింహ,బొబ్బలి చంద్రయ్య, కురుమతి అబ్బయ్య, ముసుకు బుచ్చిరెడ్డి,కర్నాటి యాదయ్య,కర్నాటి తుకారం, తదితరులు పాల్గొన్నారు.



శాస్త్ర పాఠశాలలో ఎవల్యూషన్ డే

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పరిణామ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం నల్లగొండ పట్టణంలోని శాస్త్ర పాఠశాలలో పరిణామ దినోత్సవ సదస్సునిర్వహించారు.ఈ సందర్భంగా 24 నవంబర్ 1859న చార్లెస్ డార్విన్ చే రాయబడి పరిణామం, సహజ ఎంపిక భావనలను ప్రజలకు పరిచయం చేసిన ఆరిజిన్ ఆఫ్ స్పీసీస్ ప్రారంభ ప్రచురణ వార్షికోత్సవాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్‌కు డార్విన్ చేసిన కృషిని కొని ఆడారు. డార్విన్ పరిణామ సిద్ధాంతం ద్వారా పరిణామాత్మక జీవశాస్త్రం పై అవగాహన కల్పించడానికి పరిణామ దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. జీవితంలో వెలుగులు కావాలనుకునే వారు తప్పక వైజ్ఞానిక స్పృహ పెంచుకుంటారని, జీవ పరిణామం గురించి తెలుసుకుంటారని తెలిపారు. సృష్టి వాదాన్ని చావుదెబ్బ తీసిన డార్విన్ పరిణామ సిద్ధాంతం వెలువడిన నేడు ప్రతి సంవత్సరం ఎవల్యూషన్ డే గా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర స్కూల్ కరస్పాండెంట్,నల్లగొండ జిల్లా కమిటీ కార్యదర్శి వాల్గొండ వెంకటేశ్వర్లు, సమత విభాగం కన్వీనర్ కోకిల పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

- మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ స్కీములను పక్కాగా అమలు చేస్తుందని ,చెయ్యి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

ప్రశ్నించే గొంతులకే పట్టం కట్టాలి



- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

ప్రశ్నించే గొంతులకే పట్టం కట్టాలని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపిలను ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,నిత్యం ప్రజా సమస్యల సాధన కోసం కార్మికుల కష్టజీవుల మహిళల మైనార్టీల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టుల గొంతు అసెంబ్లీలో వినపడాలనివారుఅన్నారు. అసెంబ్లీ ఎన్నికలు రాగానేమద్యం డబ్బుతో గెలవాలని చూసేవారికి తగిన గుణపాఠం చెప్పాలని,ప్రజల సమస్యల సాధన కోసం పనిచేసే కమ్యూనిస్టులు నిరంతరం కార్మికులు కర్షకులు కష్టజీవుల కోసం ఏ సమస్య వచ్చినా మేమున్నామంటూ ముందు నిలిచి పోరాడి లాఠీలకు తూటాలకు లెక్క చేయక ప్రజల కోసమే పని చేసే వారు అని వారన్నారు.మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తున్న పార్టీని ఆదరించాలని,అవకాశవాద రాజకీయాల కోసంరంగులు మార్చే, జెండాలు మార్చే నాయకులను ఓడించాలనిపిలుపునిచ్చారు. ప్రజా సమస్యలే పరిష్కారం కోసం ముందుకెళ్తున్న సిపిఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అధిక మేజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మా హామీలు అమలుచేసే వారికే మా ఓట్లు

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కల్లుగీత కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేసే వారికే ఓట్లు వేస్తామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అన్నారు. శనివారం నల్లగొండ మండలం జికే అన్నారం గ్రామంలో కరపత్రాన్ని విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు అడుగుతున్నారు సరే కల్లుగీత కార్మికుల అభివృద్ధికి మీరేం చర్యలు తీసుకుంటారో చెప్పండని ప్రశ్నించారు. గీతన్నల సంక్షేమం కోసం పాలకులు ఇస్తున్న హామీలు నీటి మూటలు గానే మిగులుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో గీత వృత్తిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఐదులక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని తెలిపారు. 4366 సొసైటీలు, 3709 టీఎఫ్‌టీలలో రెండున్నర లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నారని, గణనీయమైన సంఖ్యలో గీత కార్మిక కుటుంబాల జనాభా ఉన్నప్పటికీ వారి సంక్షేమం కోసం గత ప్రభుత్వాలు కంటితుడుపు చర్యలు తప్ప అభివృద్ధికి చేసిందేమీ లేదని పేర్కొన్నారు. కల్లు షాపు ఉన్న ప్రతి గ్రామానికి చెట్ల పెంపకం కోసం ఎకరాల భూమి, కల్లుకు మార్కెట్ , నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. వృత్తిలో ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలి. సేఫ్టీ మోకులు ఇవ్వాలి. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. ఎక్స్ గ్రేషియా పది లక్షలకు పెంచాలి. గీతన్న భీమా అమలు చేయాలి. ఏజెన్సీ ఏరియాలోని గీత కార్మికులకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేముల సత్తయ్య, శంకర్, వెంకట్ రెడ్డి, నరసింహ, పరుశరాములు, కృష్ణయ్య, వెంకటరెడ్డి, సావిత్రమ్మ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

లెక్కింపు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- పార్కింగ్ ,భద్రత అంశాలపై ప్రత్యేక ఏర్పాట్లు
- జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సాధారణ ఎన్నికలు-2023 లెక్కింపు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.శనివారం సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్స్‌లో ఏర్పాటుచేసిన సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూములను అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్‌రెడ్డి తో కలిసి పరిశీలించారు.లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కౌంటింగ్ కోసం ఏర్పాటుచేసిన గదులను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పార్కింగ్ సదుపాయంతో పాటు భద్రత పరమైన అంశాలను పరిశీలిస్తూ కలెక్టర్ పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రా ల లోపల బయట సీసీ కెమెరాల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద లైటింగ్ బార్కెట్లు మీడియా సెంటర్ అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి లక్ష్మిని గెలిపించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు లక్ష్మిని గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను కోరారు. పట్టణంలో ని సుందరయ్య నగర్ లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు, నీళ్లు, నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి అవినీతి కుటుంబ పాలన చేస్తున్నదని అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, ఉపాధి లేక నిరుద్యోగులు రోడ్డున పడ్డారని విమర్శించారు. నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి సిపిఐఎం పార్టీ ని ఆదరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు తురక వీరయ్య, శీలం సాంబయ్య పాశం వీరబాబు పంగా కృష్ణ,పంగ వెంకట్, బత్తిని అక్కమ్మ సుభద్ర, మిన్నమ్మ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

[As per the Judgment dt. 25th September, 2018 of Hon'ble Supreme Court In WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr].

Name and address of Candidate: **KOTHI INDIRA**,
H.No.7-87/1,BalishettiGudem(Village),Shaligouraram(Mandal), nalgonda district. Telnagana.

Name of Political Party : **TELANGANA COMMUNIST PARTY OF INDIA**
Name of The election : LEGISLATIVE ASSEMBLY
Name of the Constituency : 96-THUNGATHURTHI (SC)

KOTHI INDIRA,A candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No	Name of the court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	1-Prl.Junior Civil Judge Court Malkajgiri.	FIR No.925/2021 Dt. 25-09-2021	Examinaton	34, 427, 448

(B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of the court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed	
1	JCJ Cum XXIV Addl MM at Hayathnagar	338,134,187,196	Disposed Dt: 23-02-2023	Settled before lok adalat
2	Not Applicable	Not Applicable	Not Applicable	

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Format C-1

Declaration about criminal cases

[As per the Judgment dt. 25th September, 2018 of Hon'ble Supreme Court In WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr].

Name and address of Candidate: **ASHAMALLA RAVI PRASAD**,
H.No.1-88,Sangem(Village),Thungathurthy(Mandal), suryapet district. Telnagana pin:508224

Name of Political Party : **INDEPENDENT**
Name of The election : LEGISLATIVE ASSEMBLY
Name of the Constituency : 96-THUNGATHURTHI (SC)

I ASHAMALLA RAVI PRASAD, A candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No	Name of the court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	1-Prl.Junior Civil Judge Court Suryapet	FIR No.165/2019 Dt. 25-09-2021	Summons	IPC 457, 380
2	Junior Civil Judge Court Thungathurthi	FIR No. 35/2021 Dt.13-07-2021	Examination	IPC 457, 380
3	Junior Civil Judge Court Thungathurthi	FIR No.08-2021 Dt. 27-02-2021	Summons	U/S.354-D, 504, 323R/W34 IPC
4	Junior Civil Judge Court Thungathurthi	FIR No.33/2021 Dt. 30-10-2021	Examination	IPC 379, 34

(B) Details about cases of conviction for criminal offences

Sl.No	Name of the court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-చివ్వేంల

అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం బండమీది చందుపట్ల గ్రామంలో పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు ఆధ్వర్యంలో ఓపీడీఆర్ పార్టీ ఎంపీటీసీ కోడి బండ్లయ్యతో పాటు బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీలకు చెందిన 200మంది జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండావాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2014 సంవత్సరానికి ముందు ఆకలిచావులు ఉండేన్నారు. నేటి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రజలు మూడుపూటలు కడుపు నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ సంజీవ్‌నాయక్, సర్పంచ్ బోయిల కృష్ణ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ధరావత్ బాబునాయక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శిగ వీరస్వామి, గుద్దేటి వెంకన్న, అమరగాని అబ్బులుగౌడ్, పాల్గొన్నారు.

ఓటు వేసిన ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును ఎస్పీ రాహుల్‌హెగ్డే వినియోగించు కున్నారు. శనివారం స్థానిక శ్రీవేంకటేశ్వర ఇంజ నీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో ఎస్పీ ఓటు వేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కుకు చాలా ప్రాధాన్యం ఉన్నదని తెలిపారు. ప్రజాస్వా మ్యబద్ధంగా జరుగు తున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దేశంలో వికలాంగులను గౌరవించిన ఒకే నాయకుడు కేసీఆర్

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



దేశంలో వికలాంగులను గౌరవించిన ఒకే నాయకుడు కేసీఆర్ అని మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో దివ్యాంగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా అన్నారు.కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇస్తున్నదని మండిపడ్డారు.ఎలాగూ గెలిచేది లేదని పేజీలకు పేజీలు రాశారని ఎద్దేవా చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత లేదని స్పష్టమైందన్నారు. ఒక్కొక్క వికలాంగుడు ఒక్కొక్క కేసీఆర్ కావాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ దివ్యాంగుల ఆత్మ గౌరవం పెంచారని తెలిపారు.30వ తేదీ న కారు గుర్తుకు ఓటు వేసి రాబోయే విజయంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

చట్టసభల్లోకి సీపీఐ(ఎం) అభ్యర్థులను పంపండి

నవతెలంగాణ-నేరేడుచర్ల



చట్టసభల్లోకి ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను పంపాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ఓటర్లను అభ్యర్థించారు.మండలంలోని ఫత్తేపురం గ్రామంలోఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పార్టీ అభ్యర్థి మల్లులక్ష్మిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలైనా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు మూడు ఎకరాలు, దళితబంధు, బీసీబంధు, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు, గ్రూప్ వన్ పేపర్ లీకేజ్, డ్వాక్రా మహిళా సంఘాలకు పావులావడ్డీ రుణాలు, ఏ ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు.గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న ఆరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప నేటికీ అభివృద్ధి సరిగా నోచుకోలేని గ్రామాలు ఉన్నాయన్నారు.అందుకే ప్రజాసమస్యల పై క్షేత్రస్థాయిలో పోరాడుతున్న ఆ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, మాజీ సర్పంచ్ మచ్చ సోమయ్య, మడుపు దేవయ్య, వెంకయ్య, ములకలపల్లి నాగేష్, వెంకటయ్య, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాదరిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-అర్వపల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం మండలకేంద్రంలో జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్ కుంచెమర్తి గ్రామంలో, ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీ నరసయ్యయాదవ్ జాజిరెడ్డిగూడెం జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కొమ్మల గ్రామాల్లో పిఎసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి నరేష్ గ్రామ సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య ఉప సర్పంచ్ పులిచర్ల ప్రభాకర్ కనుక శ్రీనివాస్ దావుల గోపాల్ పుల్చెర్ల ప్రభు కడారి శ్రీరామ్, శాఖ అధ్యక్షుడు దుబ్బాక యల్లం రాజు. రైతు కోర్టినేటర్డి ఎండి . గౌసుద్దీన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. ఉగ్గం లింగరాజు. సభ్యులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-పాలకవీడు



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు.గుడుగుంటల పాలెం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సింగారంలో భిక్షం, ఎల్లాపురంలో తీగల వెంకటరెడ్డి, బెట్టెగూడెంలో సైదిరెడ్డి, మేగడం పాడుతండాలో రవినాయక్, రావిపహాడ్‌లో నంబూరు కృష్టారెడ్డి, కోటిరెడ్డిలు, గుండెబోయిన గూడెంలో సైదులు, వెంకట్‌నాయుడు, ప్రశాంత్, అలింగాపురం గ్రామంలో కొత్త వీరారెడ్డి అధ్యక్షతన ప్రచారం నిర్వహించారు.



ఇందిరమ్మ రాజ్యం రావాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యరిబీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామరం

రాష్ట్రంలో సంక్షేమం కావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటమి భయం పట్టుకొని అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బొమ్మలరామారం మండలంలోని తిమ్మాపూర్,బోయిన్ పల్లి, కంచల తండా, రామస్వామి తండా, గోవిందా తండా, పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు...సోనియా గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చేయి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.కేసిఆర్ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఎందరో నిరుపేదలు ఇండ్లు లేక రోడ్లపై జీవనం సాగిస్తున్నారని కానీ కేసీఆర్ 150 గదులతో పెద్ద గడీని కట్టుకుండన్నారు. కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అవకాశం ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశమివ్వండి

- చెప్పులు కుడుతూ వినూత్న రీతిలో ప్రచారం
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ- కోదాడరూరల్



ప్రజా సమస్యలపై గుంతెత్తి పోరాడే నిరుపేద అభ్యర్థి నైనా తనకు ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో మెయిన్ రోడ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెప్పులు కుడుతూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేకమంది ఎమ్మెల్యేలుగా పనిచేశారు అని ఏ ఒక్కరూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని ఈసారి కచ్చితంగా సిపిఎం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని తెలిపారు. పెద్ద చెరువును ట్యాంక్ పండుగ ఏర్పాటు చేస్తానని ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. పట్టణ ప్రజల విశ్రాంతి తీసుకోవడానికి కూడా కనీసం పార్కులు కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. నియోజకవర్గం అవినీతి మయంగా మారింది అని యువత డ్రగ్స్ కు బానిసై అనేకమంది చెడిపోతున్నారు అన్నారు. అసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలో కార్మికుల,కర్షకుల,బడుగు, బలహీన వర్గాల, దళిత గిరిజన మైనార్టీ ప్రజల సమస్యలపై గలంమెత్తుతారన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలుఓట్ల కోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారన్నారు.ఎన్నికల్లో బూర్జువ, భూస్వామ్య పార్టీలను ఓడించాలని కోరారు. బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కమ్యూనిస్టు మార్క్ లిస్ట్ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు యాదవుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు , జిల్లా కమిటీ సభ్యులుదేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండా సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు,ఆరె రామకృష్ణారెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు జూలకంటి విజయలక్ష్మి, పట్టణ నాయకులుదాసరి శ్రీనివాస్, కుక్కడపు నలిని, గిరిజ,మరియన్న,పాపా చారి,నవీన్, రహమాన్, వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్ రెడ్డికి బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

డబ్బు అహంకారంతో వచ్చిన రాజగోపాల్ రెడ్డి కి ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన మండలంలోని రాచకొండ,కడీలభాయి తండా,తుంబాయి తండా,వెంకంబాయి తండా,గంగ మూల తండా,పల్లగట్టు తండా, వాచ్చతండ,కడప గంటి తండా,బోటిమీది తండ లో మాట్లాడారు.వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.ఎమ్మెల్యేగా గెలిపిస్తే మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెల రూ.3వేలు,పెన్షన్లు 5016,దివ్యాంగుల 6016,గ్యాస్ సిలిండర్ రూ.400లకు ఇస్తామన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు.ప్రతి ఇంటికి రూ ఐదు లక్షల కేసీఆర్ భీమా కల్పిస్తామన్నారు.అగ్రవర్ణ పేదలకు ఉచిత రెసిడెన్షియల్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే వారికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం,ఉద్యోగ కల్పన,రైతుబంధు ఎకరాకు రూ.16వేలు పెంచుతామన్నారు.ఒకే సంవత్సర కాలంలో నియోజకవర్గానికి సుమారు రూ.600 కోట్లు అభివృద్ధి పనులు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేశానన్నారు.ప్రజలను మోసం చేసి 2018 లో గెలిచిన రాజగోపాల్ రెడ్డి ఏనాడు ప్రజలకు కనబడ లేదన్నారు.తాను ఓడిన ప్రజల మధ్యనే ఉన్నానన్నారు. రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం రూ.18 వేల కోట్లకు బిజెపికి అమ్ముడు పోయాడన్నారు.ఉప ఎన్నికకు కారకుడయ్యారన్నారు.ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించినందుకు నిధుల వరద పారించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంతం పట్ల తనకు అత్యంత ప్రేమ ఉంటదన్నారు.ఆలోచన చేయండి ఎప్పుడు ఏ పార్టీలో ఉండి ఎప్పుడు ఏం మాట్లాడు తాడో తెలియని రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి మళ్లీ మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంట పాల్వాయి స్రవంతి జడ్పిటిసి వీరమల్ల భానుమతి కత్తుల లక్ష్మయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతో అభివృద్ధి సాధ్యం

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్నవెంకులు

నవతెలంగాణ-నకిరేకల్



కమ్యూనిస్టులతో అభివృద్ధి సాధ్యమని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు, ఆ పార్టీ జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీ పార్టీ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో భాగంగా ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ లో మాట్లాడుతూ టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో పేదలకు కార్మికులకు రైతులకు న్యాయం జరగలేదన్నారు. చట్టసభల్లో కమ్యూనిస్టులకు ప్రాధాన్యం లేకపోవడంతో ప్రజా సమస్యలు పట్టించుకునే వారు లేరన్నారు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని పోరాడేది సిపిఎం పార్టీ మాత్రమే నన్నారు .కార్మిక, కర్షక , ఉద్యోగ తదితర అన్ని రంగాలలో కూడా పార్టీ వారి హక్కుల కోసం ఎనలేని కృషి చేసిందన్నారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై గళం వినిపించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, వంటేపాక వెంకటేశ్వర్లు, లూర్దు మారయ్య, లక పాక రాజు, సిహెచ్ నాగమణి, బి ఇందిరా, సాకుంట్ల నరసింహ, ఏ తాజేశ్వర్, గింజల లక్ష్మి, బుచ్చి రాములు, శశికళ, ఆర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మండలం లోని బస్వాపూర్ గ్రామం నుండి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ జిల్లా యువ నాయకులు ఎడ్ల వెంకట్ రెడ్డి, సమి బాయ్ ఆధ్వర్యంలో పులి ప్రదీప్ సమక్షంలో బిజెపి నుండి 9వ వార్డు మెంబర్ ఉడుత గణేష్, బిజెపి నాయకులు పులి స్వామి, ఉడుత గణేష్ మెడబోయిన క్రాంతి కుమార్, యువకులు బిజెపికి రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక అక్కస్‌తో ఆరోపణలు

- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అభివృద్ధి చేసి ఓర్వలేకనే అక్కసుతో బీఆర్ఎస్ పార్టీపై ,ఎమ్మెల్యే గొంగిడి సునీత పై, అక్కసుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు ఆరోపణలు చేస్తున్నారని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని లైట్ సైకిల్ మోటార్ అసోసియేషన్ నుండి , ఇతర యువకులు మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని, హరి శంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ జుకంటి రవీందర్‌తో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని, ఆలేరు అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఏలుగలశివ, గాండ్లశ్రీకాంత్, పాండు, ఏలుగల మనోజ్,గాండ్ల లక్ష్మణ్, గాండ్ల శంకర్, గాండ్ల రాజు, గాండ్ల వెంకట్ సాయి, మడిశెట్టి హరీష్, ఏలుగల ఉదయ్, ఏలుగల రమేష్,ఏలుగల శ్రీను, చింతపండు రాము, మంద. బాలయ్య, ఏలుగల. రామయ్య, పెద్ద ఎత్తున మహిళలు ఉన్నారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌పోరెడ్డి.శ్రీనివాస్, గ్రంథాలయాల డైరెక్టర్, ఆడేపు. బాలస్వామి, ఆలేరు మునిసిపల్‌చైర్మెన్ వస్పరి.శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు జూకంటి రవీందర్, జూకంటి శంకర్, వార్డు కౌన్సిలర్ లు ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న వలసలు

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ లోకి కాంగ్రెస్ ,బిజెపి పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు భారీగా చేరుతున్నారు. శనివారం బొమ్మలరామారం,ఆత్మకూరు రాజపేట ,దుప్పెల్లి గ్రామాల నుండి ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్ లో చేరగా వారికి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో బొమ్మలరామారం మండలం తిరుమలగిరి నుండి మాజీ సర్పంచ్ తెల్జురి నరసింహ వార్డు సభ్యులు తెల్జురి శ్రీను నాయకులు షానూర్ ,వినోద్ ఆత్మకూరు మండలం తుక్కాపూర్ నుండి సం గపాక బాల నరసయ్య,రవి ,రామచందర్ ,రాజపేట మండలం నెమలనుండి మోద బిక్షపతి ,భద్రయ్య ,పత్తి వెంకటయ్య దుప్పెల్లి నుండి పాల్సన్ సుభాష్ ,శివ మహేష్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత

నవతెలంగాణ-బొమ్మలరామరం



సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ముందుగానే వివిధ పార్టీల చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత అన్నారు.శనివారం మండలంలోని తిరుమలగిరి గ్రామం నుండి యువకులు భారీ ఎత్తున పార్టీలో చేరారు.అనంతరం గొంగడి సునీత మహేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరాఫ్ నిలిచిందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ కుటుంబ సభ్యులందరూ కృషి చేయాలన్నారు.అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గడపగడపన ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నునవత్ అశోక్ నాయక్, ఉప సర్పంచ్ శేఖర్ నాయక్,కుమార్ నాయక్, జనరల్ సెక్రెటరీ నునవత్ రాజు,విద్య విభాగ సెక్రెటరీ ధిరావత్ వినోద్ నాయక్, బంజారా ప్రధాన కార్యదర్శి రుణవత్ అరుణ్ నాయక్, పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకొస్తాయి

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ- హుజూర్‌నగర్‌రూరల్

కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మరోమారు అధికారంలోకి తీసుకొస్తాయని స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం, బూరుగడ్డ, కరక్కాలయగూడెం, లింగగిరి, లకారం, శ్రీనివాసాపురం, అమరవరం, అంజలిపురం గ్రామాలల్లో ఎన్నికల ప్రచారాన్ని మలిదశ ఉద్యమకారురాలు కాసోజు శంకరమ్మతో కలిసి ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతుభీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. హుజూర్‌నగర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు లింకురోడ్లు, తన హయాంలో ఏర్పాటుచేశానని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, పట్టణాలలో దీటుగా పల్లెలు సైతం అభివృద్ధి చేశానని అన్నారు. గతంలో మండల పరిధిలో ఒక్కటే బస్తీదవాఖానా ఉండగా, ప్రస్తుతం వేపలసింగారం, అమరవరం గ్రామంలో బస్తీ దవాఖానాలు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. . ప్రచారానికి వెళ్లిన ప్రతి గ్రామంలో శాసనసభ్యుడు సైదిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. మర్రిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తోట



కవితనాగేశ్వరరావు, ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నహీం, ఎంపీటీసీ చిలుకూరి రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



సాగర్ అభివృద్ధి అంతా జానారెడ్డి చేసిందే

• ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

రాబోయే కాంగ్రెస్ ప్రభులో ప్రతి మండలంలో ఎస్సీ,ఎస్టీల కోసం గురుకులం స్కూల్స్ ఏర్పాటు చేస్తామని అరు గ్యారెంటిలను అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండలం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జయవీర్ గమాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల 2500 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో వంట గ్యాస్ 500 రూపాయలకు అందిస్తుంది. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు బస్ ప్రయాణం పూర్తిగా ఉచితం, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేని వారికి 5లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది, ఉద్యమకారులకు 250చ.గ. ఇంటి స్థలం ఇస్తుంది అని తెలియజేశారు. ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 6లక్షల రూపాయలు ఇస్తుంది. అర్హులందరికీ పోడు భూముల పట్టాల పంపిణీ చేస్తుంది. ప్రతి గూడెం, తండా పంచాయితీలకు ఏటా 25లక్షలు కేటాయిస్తుందని అన్నారు.ఎస్టీల కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు, ఒక్కో కార్పొరేషన్ కు 500 కోట్లు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో ఎస్సీ,ఎస్టీల కోసం గురుకులం స్కూల్స్ ఏర్పాటు చేస్తాం అని తెలియజేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గౌడల ఆత్మగౌరవం పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

గౌడల ఆత్మగౌరవం పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్‌గౌడ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాటిచెట్టు పై నుండి కింద పడి మరణించిన గీత కార్మికుని కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గతంలో ఎన్ని పైరవీలు చేసినా ఎక్స్ గ్రేషియా వచ్చేది కాదన్నారు. ప్రస్తుతం పైరవీలు లేకుండా ఆన్‌లైన్ దరఖాస్తు ద్వారా నగదు ఎక్స్ గ్రేషియా వస్తుందన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పచ్చి రాజకీయ అవకాశవాది అని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక మంది బహుజనులు, గౌడులను రాజకీయంగా అనేక ఇబ్బందులు పెట్టిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడులో ఓడించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో గీతన్నలకు అడ్డా పన్ను రద్దు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆత్మగౌరవం ప్రతీకగా సర్దార్ సర్వాయ్ పాపన్న జయంతి, వర్ధంతులను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. గౌడ సోదరులందరూ మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గిరికటి నిరంజన్‌గౌడ్, పెద్దిటి బుచ్చిరెడ్డి, బొంగు జంగయ్యగౌడ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యమనేత సైదులును గెలిపించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మునగాల

వ్యవసాయ కార్మిక ఉద్యమనేత, నీతి, నిజాయితీ కలిగిన వ్యక్తి, సీపీఐ(ఎం) కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులును గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని నారాయణగూడెం, రేపాల, మునగాల, ఆకుపాముల గ్రామాలలో ప్రచారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సైదులుకు ఓటేసి గెలిపించాలని కోరారు.కమ్యూనిస్టులకు ఓట్లు లేవని..గెలవరనే వారికి ఎర్రజెండా సత్తా ఏంటో చూపించాలన్నారు.కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని తెలిపారు.రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని గుర్తుచేశారు కోదాడ నియోజకవర్గంలో సాగు,తాగు నీటి కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని చెప్పారు. పేదల బతుకులు మారాలంటే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి తనను



గెలిపించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మట్టిపెల్లి సైదులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీ రాములు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ,పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం జిల్లానాయకులు షేక్ సైదా, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు,ఆరె రామకృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, నారాయణగూడెం గ్రామ శాఖ కార్యదర్శి గోపిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను గెలిపించండి

• సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ

నవతెలంగాణ- భువనగిరి

నిరంతరము పేదలు రైతులు మహిళల హక్కుల కోసం అహర్నిశలు పోరాడే సిపిఎం పార్టీని గెలిపించాలని బోనగిరి నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ ప్రజలకు విజ్ఞప్తి చేశారు శనివారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాగి రైల్వే స్టేషన్ రాయగిరి గచ్చుబాయి సంజీవ నగరంలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలతో ఓటర్లను మభ్యపెట్టడానికి వస్తున్నారని ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు. ఎన్నికలలో డబ్బులు పద్యము విచ్చలవిడిగా పంపిణీ చేసి ప్రజలను ప్రలోభాలను పెట్టే నాయకులు ప్రజా సమస్యలు పట్టించుకోరని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా భువనగిరి పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమైన్నారు. మున్సిపాలిటీ సంబంధించిన భూములు అన్యాక్రాంతమవుతున్న పట్టించుకోవడం లేదన్నారు కవులకు కళాకారులకు నిలయమైన భువనగిరిలో కనీసం టౌన్ హాల్ను నిర్మించకపోవడం



బాధాకరమన్నారు. అవుట్‌డోర్ స్టేడియం లేకపోవడం, సరైన సౌకర్యాలతో మార్కెట్ యార్డ్ లేకపోవడం ఎమ్మెల్యే పనితీరు తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ నాయకులు మాటూరి బాలరాజు దాసరి పాండు, మాయ కృష్ణ ,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, బందెల ఎల్లయ్య, పాల్గొన్నారు.

దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 16,9 వార్డుల్లో సీపీఐ(ఎం) నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేద ప్రజలు, కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం 40 ఏళ్లుగా పోరాటాలు నిర్వహిస్తున్న నర్సిరెడ్డిని గెలిపించాలన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్, నాయకులు బొడ్డు రాజు, నెల్లికంటి నర్సింహా, కలకుంట్ల శివ, ఎర్ర ఊషయ్య, వీరమల్ల యాదయ్య, మహేశ్, గుణమోని అయిలయ్య, సుర్కంటి



బలరామ్‌రెడ్డి, గుణమోని కృష్ణ, జాజుల బిక్షపతి, దోనూరి నిర్మల, బత్తుల జయమ్మ, వీరమల్ల యాదమ్మ, ఎమ్‌డి.రేష్మ ఎమ్‌డి.బాబా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
యాదాద్రి భువనగిరి
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బక్కతట్ల లింగస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని నమూనా ఈవీఎం బ్యాలెట్ తో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పేట సర్పంచ్ చక్రం జంగయ్య,మాజీ సర్పంచ్ ఆల్బాసిపేట కిష్టయ్య,ఉపసర్పంచ్ ఏనుగు బాలమణిమాధవరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు. మునుగోడును అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఎల్లగిరి సర్పంచ్ రిక్కల ఇందిరసత్తిరెడ్డి కోరారు. శనివారం మండలంలోని ఎల్లగిరి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని మరొకసారి గెలిపించి అసెంబ్లీకి పంపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్,మండల నాయకులు రిక్కల భాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్ సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కందగట్ల పద్మా రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు రిక్కల బాలకృష్ణారెడ్డి,కందగట్ల వెంకట్ రెడ్డి,పెద్దిరాజు,మధుసూదన్ రెడ్డి,బాలరాజు,కొత్త శ్రీశైలం,మేకల పద్మ తదితరులు పాల్గొన్నారు.

'బిక్షమయ్య గౌడ్ పై ఆరోపణలు తగవు'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పై, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆరోపణలు తగవని గౌడ సంఘం సీనియర్ నాయకులు, బిమగా ని. వెంకటేష్ గౌడ్ ,చెక్కిల. శ్రీనివాస్ గౌడ్ అన్నారు, ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో గౌడ కులస్తుల సమావేశం ఏర్పాటు చేశారు. బూడిద బిక్షమయ్య గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు తగదన్నారు .ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోహన్ గౌడు, రమేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, మేకల. భాను. గౌడ్, మిట్ట.జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి జిల్లా లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపగంటి అంజయ్య ఆధ్వర్యంలో టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ అధ్యక్షులు వీర స్వామి సమక్షంలో ఎస్ బాలచంద్రుడు అధ్యక్షతన సంఘం యాదాద్రి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . రీజినల్ ప్రెసిడెంట్ గా టి వి కె చారి, రీజినల్ సెక్రెటరీగా పి వాసు, వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి మోతీరామ్, ఫైనాన్స్ సెక్రెటరీగా జె వెంకన్న, జాయింట్ సెక్రెటరీగా కే శ్రీదేవి తోపాటు, టి భవాని ప్రసాద్, బి నాగేశ్వర్, పి విశాల, మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా ఎస్ బాలచంద్రుడు పాల్గొన్నారు.

సునీతని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు జామియా మస్జీద్ దగ్గర జుమ నమాజ్ తర్వాత ముస్లిం సోదరులకు కార్ గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ముస్లిం సోదరులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోప్షన్ మెంబర్ రియాజ్, పట్టణ అధ్యక్షులు షాబోద్దీన్ , అంజాద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

పైళ్ల వనిత రెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్



రానున్న సార్వత్రిక అసంబ్లీ ఎన్నికల్లో భువనగిరి బిఆరెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పైళ్ళ వనిత రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నా తాళ్ల గూడెం, మందాపురం, సాయి రెడ్డిగూడెం లో ఇంటింటికి తిరిగి ఈ నెల 30 న జరుగనున్న ఎన్నికల్లో శేఖర్ రెడ్డి కి అత్యధిక ఓట్లు వేయాలని, భువనగిరి నియోజక వర్గాన్ని ముఖ్యమంత్రి చలువతో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఈ ప్రాంతంలో మిగిలిపోయిన అభివృద్ధిని పూర్తి చేస్తారని అన్నారు. ఎం తుర్కపెల్లి, చిత్తపురం, వివిధ గ్రామాలలో స్థానిక నాయకులు శేఖర్ రెడ్డి గెలుపుకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, పలుసం రమేష్, ఏనుగు అంజిరెడ్డి,సోలిపురం సాగర్ రెడ్డి, నలబోలు నర్సింహ,పబ్బు శ్రీనివాస్, మోటె నర్సింహ, ఉద్దగిరి భాస్కర్, కొకుంట్ల సోమిరెడ్డి, నిమ్మల శ్రీనివాస్, గూడూరు కృష్ణారెడ్డి, గుడిసె నరసింహ, బాల్ రెడ్డి, మోటె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కిషోర్ కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా డెమో ఈవీఎం ను చూపిస్తూ కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గాదరి కిషోర్ కుమార్ ను తుంగతుర్తి నియోజకవర్గంలో భారీ మెజారిటీ తో గెలిపించాలి అని ఇంటి ఇంటికి గడప గడపకు ప్రచారం చేశారు. ప్రచారంలో సర్పంచ్ ఖమ్మంపాటి పరమేష్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీరాముల నర్సింహ , ఉపసర్పంచ్ ముద్దరబోయిన సోమన్న ,మాజీ ఉపసర్పంచ్ శీల సత్తయ్య ఖమ్మంపాటి మల్లేష్, కడియం నాగయ్య, శీల అవిలమల్లు బందనాదం అంతోని, ఖమ్మంపాటి సోమన్న ,శీల ఎలెందర్ ,శీల మహేందర్ ఖమ్మంపాటి సోమన్న చేగొని ఎల్లయ్య శీల మహేష్ ఖమ్మంపాటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పైళ్లను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పట్టణంలోని 21 వ వార్డులో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారంబీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండెబోయిన సురేష్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రహీమ్, సురేష్, చందు, భవాని, శంకర్, పాశం చంద్రపాల్, బెల్లం కొండ సురేష్, పదం శివ, ముఖ్య కార్యకర్తలు, మహిళలు సుమలత, బాలమణి, నిరోషా, మయూరి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌస్‌నగర్‌లో ఎంపీపీ ప్రచారం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం లోని గౌస్‌నగర్ గ్రామంలో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ శుక్రవారం సాయంత్రం ఇంటింటికి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల నాయకులు పాక వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు చీరిక మల్లారెడ్డి, సిహెచ్ భాగ్యలత , పి మౌనిక, భూషబోయిన మహేష్, రాగిరు కృష్ణ, పాక అమరేందర్, పల్లెర్ల మహేందర్ పాల్గొన్నారు.

నేడు భువనగిరికి సీతారాం ఏచూరి రాక

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రిభువనగిరి జిల్లాలో ఉన్న భువనగిరి, మునుగోడు, నకిరేకల్ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 26న ఆదివారం రోజున మధ్యాహ్నం 1 గంటలకు అంబేద్కర్ చౌరస్తా వద్ద జరుగు రోడ్ షో కార్యక్రమానికి సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలంతా అవకాశవాద బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెసులను ఓడించాలని వారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు అభివృద్ధి చెందే విధంగా పాలనను అందించలేదని వారన్నారు. కావున సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. రేపు జరగబోయే రోడ్ షో ను కార్మిక ,కర్షక, విద్యార్థి ,యువజన, మేధావులు, ఉద్యోగులు ప్రజలంతా హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

26న భువనగిరిలో సీతారాం ఏచూరి రోడ్ షోను జయప్రదం చేయండి....

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

బీబీనగర్ : సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ ఈ నెల 26 న భువనగిరిలో జరిగే సీపీఐ(ఎం) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రోడ్ షోలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్య లపైన నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) భువనగిరిలో కొండమడుగు నరసింహ, మునుగోడులో దోనూరు నర్సిరెడ్డి,నకిరేకల్‌లో బొజ్జ చిన్నవెంకులు అభ్యర్థులను పోటీలో పెట్టినదని వారి గెలుపు కోరుతూ భువనగిరి పట్టణంలో రైల్వే స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్ షో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రోడ్ షోలో ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి , కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా నాయకత్వం పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు టంటం వెంకటేశం,మండల కమిటి సభ్యులు ఎరుకల బిక్షపతి, ఎల్లముల సత్యనారాయణ,ఉమర్, మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు పాల్గొన్నారు.



గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నేడు భువనగిరి లో నిర్వహించే రోడ్ షోని కార్యకర్తలు,నాయకులు,వామపక్ష అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భువనగిరి,నకిరేకల్,మునుగోడు నియోజ వర్గాలలో నిరంతరం పేదప్రజల,కార్మికుల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తున్న నాయకులను సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులుగా నిలబెట్టిందని వారిని గెలిపిస్తే శాసన సభలో ప్రజల పక్షాన వారి సమస్యలపై ప్రభుత్వాలను నిలదీస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పానుగుల్ల రమేష్,పిట్టల చంద్రయ్య తదితులున్నారు.

చౌటుప్పల్ రూరల్ : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భువనగిరిలో రోడ్ షోకు ఆదివారం మధ్యాహ్నం 12:30 కు వస్తున్నారని చౌటుప్పల్ మండల ఆ పార్టీశాఖ కార్యదర్శి గంగాదేవి సైదులు శనివారం పేర్కొన్నారు.మునుగోడు,భువనగిరి నియోజకవర్గాల సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సీతారాం ఏచూరి రోడ్ షోకు చౌటుప్పల్ మండలం నుండి పార్టీ గ్రామ శాఖలు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లాలని గంగాదేవి సైదులు తెలిపారు.

కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్



వచ్చే అసంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఎమ్మెల్యే గా అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సంగెం , వర్కట్ పల్లి , గోకార%శీ%,మొగిలిపాక, వేములకొండ, ఆరూర్,నాతాళ్లగూడె%శీ%, పహిల్వాన్ పుర%శీ%, మల్లేపెల్లి గ్రామాలలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో గెలవాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ, ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే అనిల్ కుమార్ రెడ్డి ని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం అనంతరెడ్డి సమక్షంలో వివిధ పార్టీలనుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బాతరాజు ఉమా బాల్ నర్సింహ, మామిడి సత్తిరెడ్డి,లక్ష్మి, యూన్సీ, నీరజా, ఉలిపె మల్లేశం, బద్దం సంజీవ రెడ్డి, రసూల్ , పల్లెర్ల సుధాకర్, పోలేపాక జానకిరాములు, మస్కు నర్సింహ, రాములు, రాం బాబు, సత్తి రెడ్డి, నర్సింహ, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నల్లగొండ రీజియన్

ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

మిగిలింది మూడు రోజులే...

మొదటిపేజీ తరువాయి...

పురుషులకు రూ.300 ఇస్తుండగా కొన్ని నియోజకవర్గాలలో రూ.100 చొప్పున జనాలకి ఇచ్చి పార్టీ తరపున ప్రచారం చేయించుకుంటున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో ఒక్కొక్క పార్టీకి ఒక్కోసారి ప్రచారం చేస్తూ పొట్ట నింపుకుంటున్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలోనే అభ్యర్థులు ఖర్చు చేస్తారని ఆ తర్వాత తమకు పట్టించుకోరని అందుకే ప్రచారంలో అన్ని పార్టీలకు సహకరిస్తున్నామని పెయిడ్ ఆర్టిస్టులు పేర్కొంటున్నారు. అన్ని పార్టీలకు తిరుగుతామని ఓటు మాత్రం తాము అనుకున్న వారికి వేస్తామని బహిరంగంగానే చెప్తున్నారు. అభ్యర్థులు ప్రతిరోజు వాళ్లను తిప్పుకుంటూ వాళ్ళను ఓట్ల గా మార్చుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఓటుకు నోటు ఇచ్చేందుకు ప్రణాళిక

ఓటుకు నోటు ఇచ్చేందుకు అన్ని పార్టీల అభ్యర్థులు ఇప్పటికే సిద్ధమయ్యారు ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఓట్లు కు నోటు ఇచ్చి ఓట్లు వేయించుకున్నందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఆయా నియోజకవర్గాలలో కనీసం లక్ష నుంచి లక్షా 50 వేల ఓట్ల వరకు కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నారు. కొన్ని నియోజకవర్గాలలో ఓటుకు వేయి నుంచి రూ.2000 వరకు ,ఆర్థిక బలం ఉండి ప్రధాన పోటీ ఉన్న అభ్యర్థుల నియోజకవర్గాలలో రూ.2000 నుంచి 5000 వరకు ఓటుకు ఇచ్చేందుకు కూడా వెనకడుకుండా ప్రణాళిక తయారు చేస్తున్నారు. దీనికోసం ఆయా గ్రామాలలో, వాడల్లో ఇప్పటికే టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు భారీ ఎత్తున డబ్బులను తరలించారు. ఓట్లకు నోట్లు ఇచ్చేందుకు ప్రత్యేకంగా తమకు నమ్మకస్తులైన అనుచరణ గణాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వారికి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ జరిగే రోజుకు ముందు రోజు డబ్బులు పంపిణీ చేసేందుకు ప్రణాళిక చేసుకున్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ అయితే ప్రతి వందమందికి ఒక ఇన్చార్జి నియమించి ఆ వంద మందికి డబ్బులు పంపిణీ చేసేలా అన్ని ఏర్పాటు చేసుకున్నారు. పోలింగ్కు చివరి రెండు రెండు రోజులు అన్ని నియోజకవర్గాలలో కోట్లాది రూపాయల డబ్బు చేతులు మారనుంది.

అభ్యర్థుల బలాబలాలపై జనాల్లో చర్చ

ఎన్నికల తేదీ గడుపు దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థులతో పాటు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఓటర్లకు కూడా టెన్షన్ నెలకొంది. ప్రస్తుతం ఏ పార్టీ అభ్యర్థికి అనుకూలంగా ఉంది..? ఏ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకత ఉంది..? భవిష్యత్తులో సమీకరణం ఎలా మారుతాయి..? డబ్బు పంపిణీ ఎలా జరుగుతుంది..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నలుగురు కూడినచోట ఎన్నికల ఫలితాలు బలబలాల పైనే చర్చలు చేసుకుంటున్నారు. ఎవరు గెలిచే అవకాశం ఉంది... ఎవరికి ఎక్కువగా అవకాశం ఉంది... ఎవరి పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉంది ఎవరి ఓట్లు ఎవరికి పడతాయి దీనివల్ల ఎవరెవరికి లాభనష్టాలు ఉంటాయి అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకుంటున్నారు. ఎన్నికలకు చివరి రోజు ఏ అభ్యర్థి ఓటుకు ఎంత పంచుతారు అనే అంశంపై కూడా ప్రధానంగా చర్చ నడుస్తుంది. ఓటుకు నోటు ఇస్తేనే గెలుపు అవకాశాలు ఉంటాయని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఆయా అభ్యర్థుల ప్రచారాలపై చర్చించుకుంటూనే గెలుపు ఓటములపై అంచనాలు వేస్తున్నారు.

ఓట్ల పండగకాదు..ఐదేండ్ల భవిష్యత్తు

మొదటిపేజీ తరువాయి...

పెడుతున్న బిజెపి కావాలా..? రైతులకు 5 గంటల కరెంటు ఇస్తా అంటున్న కాంగ్రెస్ కావాలా..?24 గంటలు కరెంటు ఇచ్చే తెలంగాణ కావాలో ప్రజలే ఆలోచించాలన్నారు.కాంగ్రెస్ సమయంలో రాష్ట్ర ప్రజలు కరెంటు కష్టాలతో ఇబ్బందులు పడేవాళ్లన్నారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డికి సిగ్గు, శరం లేకుండా కరెంట్ గురించి మాట్లాడుతున్నారని మండి పడ్డారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఒక బస్సు ఏర్పాటు చేస్తామని, ఆలేరు నియోజకవర్గంలో ఎక్కడైనా కరెంటు తీగలు పట్టుకోని, అప్పుడు 24 గంటల కరెంటు వస్తుందో లేదో తెలుస్తుందని చెప్పారు. మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ కావాలా...24 గంటల కరెంటిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు.కాంగ్రెస్ వస్తే కరెంట్ పోతుందన్నారు. కాంగ్రెస్ కావాలో...కరెంటు కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చింది ఉచిత కరెంటు కాదని, ఉత్తుత్తి కరెంట్ అని విమర్శించారు. వరిధాన్యం పండించడంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నంబర్ వన్ అన్నారు. 55 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లు ఏంపీకారని గట్టిగా మండిపడ్డారు.కాంగ్రెస్ కు ఒక్కఛాన్స్ అని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాక తాగు, సాగునీటి కష్టాలు పోయయన్నారు.తెలంగాణ వస్తే ఏం అభివద్ధి జరిగిందో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్,కల్లూరు రామచంద్రారెడ్డి, సిద్దిగోని హరి శంకర్ గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బాల్ నరసయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కొండల్ రెడ్డి,వసంత శ్రీనివాస్ గౌడ్.కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సిపిఐఎం పార్టీ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు విజయాన్ని కాంక్షిస్తూ చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో శనివారం సిపిఎం పార్టీ నాయకులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్ ,సంకోజు నరసింహ చారి ,కల్లూరు లక్ష్మయ్య ,కల్లూరి శత్రజ్ఞ ,రూపని లక్ష్మయ్య, పెందోట శంకరాచారి, ఐతరాజు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

ఎర్రజెండాను ఆదరించాలి

- సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-పాలకీడు



ఎర్రజెండా ప్రాతినిధ్యం చట్టసభల్లో ఉంటే ఈ సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని సీపీఐ(ఎం) హుజూర్‌నగం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి అన్నారు. పాలకీడు మండలంలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని గిరిజన తండాలు, వివిధ గ్రామాల్లో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. తండాలలో గిరిజనులతో, మహిళా ఓటర్లను ప్రత్యేకంగా కలిసి తమకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పార్టీలు అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా, వ్యక్తిగత విమర్శలకు దూషణలకు వేదికగా మార్చారన్నారు. ఆ విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అరబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డిలను మీరు ఆదరిస్తే ఎమ్మెల్యేలుగా గెలిచి ఈ ప్రాంతానికి అనేక మౌలిక వసతులు ఏర్పాటుచేసిన, పేద ప్రజల పక్షాన నిలబడిన ఘన చరిత్ర తమ పార్టీకి ఉందన్నారు. గిరిజనుల పోడు భూములకు అక్కుపత్రాలు ఇవ్వాలని, గిరిజన యూనివర్సిటీలు పెట్టాలని, సమ భావన సంఘాలకు ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడంలో, అంగన్వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, అనేక రంగాల్లో పనిచేస్తున్న శ్రమజీవుల, కర్షకుల ఆవేదనను అనుక్షణం ప్రభుత్వాల వద్ద ప్రస్తావించేది వామపక్షాలు మాత్రమే అన్నారు. మండలంలోని కోమటికుంట, చెరువు తండా, జాన పహాడ్, కల్మెట్ తండా, మహంకాళి గూడెం, గుండ్ల పహాడ్, రావి పహాడ్, శూన్యపహాడ్, కొత్త తండా, అలింగాపురం, బొత్తల పాలెం గ్రామాల్లో ఆమె ప్రచారాన్ని నిర్వహించి, తమ లక్ష్యాలను ప్రజలకు వివరించారు. ఇతర పార్టీలకు మాకు ఉన్న తేడాని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. డబ్బు సంచులు తీసుకొని ఓట్లను కొనడానికి వచ్చే వారు ఎప్పటికీ ప్రజలకు న్యాయం చేయరని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి నేరేడుచర్ల మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు, మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, సజ్జాపురం మాజీ సర్పంచ్, మండల కమిటీ సభ్యుడు గుర్రం ధన మూర్తి, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, తరికొండ వెంకటేశ్వర్లు, వడ్డే సైదయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన భువనగిరి పట్టణంలోని ఇందిరా నగర్, రామ్ నగర్, పోచమ్మవాడ, ఎల్బీ నగర్, వంజరివాడ, బహార్పేట్ లలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్



కుమార్ రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారాతులతో, పూల వర్షంతో వార్డు ప్రజలు అనిల్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. యువతకు ఉద్యోగాలు లేవు, ప్రజలకు కొత్త రేషన్ కార్డులు లేవు, బీఆర్ఎస్ అవినీతి పాలన నుండి తెలంగాణను కాపాడుకోవాలని, ఇళ్లు లేని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానన్న తెలంగాణ సర్కార్ మాటలకు మాత్రమే పరిమితమైందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్, తెలంగాణ ఉద్యమకారుడు శెట్టి బాలయ్య యాదవ్ గారు,సిపిఐ, టీడీపీ, బీఎస్పీ, వైఎస్సార్‌సీపీనాయకులు, పట్టణ, వార్డు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు. కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాకోర్టులో మరోసారి కాంగ్రెస్‌కు భంగపాటు తప్పదు

- రైతు బంధు పై హైకోర్టు ఆదేశాలు హర్షణీయం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజాకోర్టులో మరోసారి కాంగ్రెస్‌కు భంగపాటు తప్పదని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్, బీజేపీ లు కలిసి కుట్రపూరితంగా ఐటీ, ఈడీ దాడులు చేస్తున్నారని, రేవంత్ బహిరంగ లేఖపై మండిపడ్డారు.అబద్దాలు ఆడడంతో చంద్రబాబునాయుడు, మోడీ తర్వాత రేవంత్‌రెడ్డి తయారయ్యాడని ఆరోపించారు.గ్లోబెల్స్ ప్రచారాలకు సిద్ధహస్తుడైన రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ మీద జరుగుతున్న ఐటీ ,ఈడీ దాడులు కనపడడం లేదా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి అబద్దాలు ఆడుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.బీఆర్ఎస్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు అన్ని చోట్లా విశేష స్వాగతం లభిస్తోందన్నారు.కేసీఆర్ లేకుంటే చీకట్లే అనే నిజాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.దొరలు దేశముఖ్ లే కాంట్రాక్టర్ అవతరమెత్తి కాంగ్రెస్ రూపంలో వస్తున్నారాన్నారు. బిఆర్ఎస్ కు వస్తున్న ఆదరణ చూసి పేద ప్రజల పొట్ట కొట్టి వారికొచ్చే పథకాలను ఆపే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజాక్షేత్రంలో లో భంగపాటు తప్పదన్నారు.జాతీయ పార్టీలకు సైతం పేదల సంక్షేమం పై సోయి లేదని పేరుకు జాతీయ పార్టీలైనా ప్రాంతీయ పార్టీలకంటే హీనంగా తయారైయ్యాయని అన్నారు.కాంగ్రెస్ , బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా 24 గంటల విద్యుత్ లేదన్నారు.ఉమ్మడి జిల్లాలో 12 సీట్లు గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

అభివృద్ధే నా అభిమతం

కూరగాయల వ్యాపారులకు అండగా ఉంటా

సూర్యాపేట అభివృద్ధే తన అభిమతమని.. దేశం అబ్బురపడెలా డెవలప్ చేసేందుకు ఎంత దూరమైనా వెళ్తానని బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా స్థానిక సద్దుల చెరువు ట్యాంక్‌బండ్ పై వాకింగ్ చేస్తూ మార్నింగ్ వాకర్స్‌తో మంత్రి మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేండ్లల్లో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకొని మంచి చేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలని కోరారు.చెప్పిందే కాదు చెప్పని పనులను కూడా ఎంతో అభివృద్ధి చేశామన్నారు. సూర్యాపేట 2014 సంవత్సరానికి ముందు, తర్వాత ఒకసారి మనస్సుపెట్టి ఆలోచించి ప్రజలు చూడాలన్నారు. సూర్యాపేట దశదిశలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. 2014 కు ముందు పట్టణవాసులు ఎదుర్కొన్న తాగు, సాగు నీరు విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించానని తెలిపారు.అప్పుడు కంకర తేలిన పట్టణ రహదారులను అద్దంలో మెరిసిపోయేలా చేశానని తెలిపారు.కూరగాయల వ్యాపారులకు అండగా ఉంటానన్నారు.ఎన్నికల్లో కారు గుర్తుకు మరోసారి ఓటేసి ఆశీర్వదించాలని కోరారు.

రేవంత్‌రెడ్డి సభ సక్సెస్‌తో గెలుపుపై కాంగ్రెస్ శ్రేణుల ధీమా

నవతెలంగాణ-ఆలేరు





ఆలేరు నియోజకవర్గం లోని యాదిగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ విజయభేరి సభ పెద్ద ఎత్తున జరిగింది .సభకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని ఐదు మీటర్లలోతున బొంద పెట్టాలన్నారు. లక్ష్మీనరసింహుని సాక్షిగా బీర్ల ఐలయ్యని గెలిపించి మొక్కు తీర్చాలన్నారు. గతంలో సునీతకు ఓట్లేసి గెలిపిస్తే ఆమె భర్త షాడో ఎమ్మెల్యే గుట్ట చుట్టూ ఉన్న భూములను రైతుల వద్ద నుండి అడ్డికి పావుసేరురైతుల వద్ద కొన్నారన్నారు. కారు పార్టీని ఎదుర్కొనేందుకు ఈనెల 30వ తారీకు వరకు దొడ్డి కొమరయ్య ఏర్పాటుచేసిన గుత్పల సంఘం లాగానే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసుకొని బీఆర్ఎస్ నాయకులను ఎదుర్కోవాలన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరే విధంగా తల్లి సోనియా గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో మేనిఫెస్టో ప్రకటించిందని చెప్పారు. మేనిఫెస్టో అమలు కాదని ఎద్దేవ చేసిన కెసిఆర్, కేటీఆర్‌లు ఓటమి భయంతో అవే పథకాలను కొంత పెంచి తమ మేనిఫెస్టోగా మార్చుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజలలో నమ్మకం ఏర్పడిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 80 స్థానాలు గెలుపు ఖాయమని చెప్పారు. ఆలేరును రెవెన్యూ డివిజన్ గా, రఘునాథపురం మాధవపురం, గ్రామాలను కాంగ్రెస్ పార్టీ గెలవగానే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆలేరు ప్రజల్లో నాటుకపోయారని ఆయన 50 వేల మెజార్టీతో గెలుస్తారని సభకు తరలివచ్చిన జనాన్ని చూస్తుంటే నాకనిపిస్తుందన్నారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరకల సుధా హేమేందర్ గౌడ్ లను కాంగ్రెస్ పార్టీ శాలువా కప్పి ఆహ్వానించారు సభ రెండు గంటలకు ప్రారంభం కావలసి ఉన్న రేవంత్ రెడ్డి రాక ఆలస్యం కావడంతో రాత్రి 8 గంటలకు ప్రారంభమైంది అయినా జనాలు రేవంత్ రెడ్డి వచ్చేవరకు ఓపికతో ఉన్నారు ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో హాజరైనారు ఆటపాటలతో ఉత్సవంగా డాన్సులు చేయడం అందరిని ఆకర్షించింది కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు టిక్కెట్ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్న నని సోనియా గాంధీకి రేవంత్ రెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తన ప్రత్యర్థి సునీతమ్మ ఆలేరు ప్రాంతానికి రెండుసార్లు గెలిపిస్తే చేసిందేమీ లేదని దోచుకోవడం దాచుకోవడం పెద్ద పెద్ద కార్లు బంగ్లాలు ఫామ్ హౌస్ లు సంపాదించారని మళ్లీ మూడోసారి గెలిపించండి అని ప్రజల్లోకి వెళ్తే అనేక గ్రామాల్లో నిరసనలు వ్యక్తం అవుతున్నాయని ఊర్ల పేర్లతో సహా గుర్తు చేశారు తన గుర్తైనా చెయ్యి గుర్తుపై ఓట్లేసి గెలిపించాలన్నారు. నాలుగు సంవత్సరాల్లో నాకు ఏ పదవి నియోజకవర్గంలోని లేకుండా ప్రజల కష్ట సుఖాలలో నేనున్నానని బీర్ల ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలు గుర్తు చేశారు .నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ముఖ్యంగా యువత రేవంత్ రెడ్డిని చూసేందుకు మాటలు వినేందుకు భారీగా తరలివచ్చారు 60 వేల మంది సభకు హాజరైనట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషంగా చెబుతున్నారు. 20 ఎకరాల స్థలంలో జనంతో నిండిపోయింది. వర్షం పడుతున్న సభలో మాట్లాడుతున్న నాయకుల ప్రసంగాలు వినడం కనిపించింది. సభ సక్సెస్ కావడంతో గెలుపు ధీమా పెరిగింది. 50 వేల ఓట్ల మెజార్టీ రావాలని కార్యకర్తలు అనుకుంటున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల సంక్షేమం

- పట్టణంలో ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని వర్గాలకు సంక్షేమం అందుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర రావు అన్నారు. శనివారం పట్టణంలోని చిరు వ్యాపారులను కలిసి సుడిగాలి పర్యటనతో విస్తృత ప్రచారం చేశారు. పట్టణంలోని సాగర్‌రోడ్డు, రైతుబజార్, మున్సిపల్ కాంప్లెక్స్, హనుమాన్‌పేట తదితర గ్రామాల్లో మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, సీనియర్ నాయకులు మదార్‌బాబా, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టో గురించి వివరంగా తెలిజేశారు. ఆయా దుకాణాదారులను, పనిచేసేవారిని కలుసుకోని వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయల విక్రేతలు, వీధీ వ్యాపారులు, చిరు వ్యాపారులు, కిరాణ, మొబైల్ దుకాణాలు, షాపింగ్ మాల్స్, మిఠాయి దుకాణాలు, చేపల వ్యాపారులు, మాంసం విక్రయదారులు, ఆటో వాలాలను కలుసుకోని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ గత పాలనలో మిర్యాలగూడ పట్టణ ప్రజలు తాగునీటి కోసం అష్టకష్టాలు పడ్డారన్నారు. మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమేనన్నారు. నల్లగొండ బైపాస్, వై జంక్షన్, తడకమళ్ల క్రాస్ రోడ్డు, రాజీవ్‌చౌక్, సుందరయ్య జంక్షన్లు, ఈదులగూడ బైపాస్, హనుమాన్‌పేట ఫ్లైఓవర్ తదితర అభివృద్ధి పనులు చేపట్టి సౌకర్యవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ఎన్ఎస్పీ క్యాంపులో ఇండోర్ స్టేడియం, కేసీఆర్ కళాభారతి, సంత్‌సేవాలాల్ భవనం, అంబేద్కర్ భవనం, మహాత్మ జ్యోతిబా పూలే భవనం, మహా ప్రస్తానం, క్రిస్తవ శ్మశానవాటిక, ఖబరస్తాన్ నిర్మాణాలు చేపట్టామన్నారు. పెద్ద చెరువు సుందరీకరణ చేసి మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

c m y k

నవతెలంగాణ

పౌరులందరికీ సమ న్యాయం న్యాయ సేవాధికార సంస్థ

నవతెలంగాణ-రామన్నపేట



భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 39ఎ ప్రకారం భారత పౌరులందరికీ సమన్యాయం అందించాలనే లక్ష్యంతోనే న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భవించిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. ప్రదీప్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించబడిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఎ ప్రకారం పిల్లలకు(0-18 సంవత్సరాల) ఉచితంగా న్యాయం అందిస్తారని ఆయన తెలిపారు. వీరితో పాటు మహిళలకు, వికలాంగులకు, వయోవృద్ధులకు, ప్రకృతి విపత్తుల బాధితులకు, సంవత్సర ఆదాయం 3 లక్షల లోపు వారందరికీ ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని ఆయన అన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందన మాట్లాడుతూ భారత రాజ్యాంగంను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో రెండు సంవత్సరాల 11నెలల18 రోజులలో రచించి అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్, హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ లకు అందజేసిన నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేశారు. న్యాయవాది మామిడి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ న్యాయ విజ్ఞాన సదస్సు లో సీనియర్ న్యాయవాది పాల్వంచ జగతయ్య, దంతూరి సత్తయ్య, లీగల్ ఆర్గనైజర్ సాయి, అగ్రి లీగల్ వాలంటీర్ వెంకటేష్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని వెంకటాపురంలో గల సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంలో కొలువైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలను శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాద రామానుజ స్వామీ కర కమలములుతో వేదపండితులు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా, నయనంద కరంగా వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణల మధ్య కళ్యాణ తంతు నిర్వహించారు. కల్యాణంలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామి వారిని మేళతాళాలు, డోలు సన్నాయి వాయిద్యాలతో అందంగా అలంకరించిన పల్లకిలో ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చి ఎదుర్కోళ్ల ఘట్టాన్ని వేదపండితులు నిర్వహించి ఉత్సవ మూర్తులను రంగుల పూలతో అలంకరించిన కల్యాణ వేదిక వద్దకు చేర్చి కల్యాణ వేడుకను వేద పండితుల వేద మంత్రోచ్ఛరణలతో కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్ దంపతులు , ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు సమర్పించారు. కల్యాణం అనంతరం హైదరాబాద్ కు చెందిన జంపాల రాం బాబు సౌజన్యంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్య సభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, ఎంపిపి నూతి రమేష్, సర్పంచ్ కొత్త నర్సింహా, ఎంపిటిసి సామ రాం రెడ్డి, వాకిటి అనంత రెడ్డి, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ అబ్జర్వర్



● విపుల్ కుమార్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం నాడు పోలీసు అబ్జర్వర్ విపుల్ కమార్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వలిగొండ మండలం సంగెం 221, 223 నెంబరు పోలింగ్ కేంద్రాలను, గోకారం 227 పోలింగ్ కేంద్రాన్ని, వలిగొండ లోని 250, 251, 252, 255, 256 నెంబరు పోలింగ్ కేంద్రాలను, పోచంపల్లి మండలంలోని కప్రాయిపల్లి 149 నెంబరు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కప్రాయిపల్లి గ్రామస్థులతో ఆయన మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు వలిగొండ, పోచంపల్లి పోలీసు స్టేషన్లను సందర్శించి ఎన్నికల దృష్ట్యా మండలంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి



తిరుమలగిరి

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని,అందుకే మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టి డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం కోసం కృషి చేయాలని, మండల పరిధిలోని సంగెం గ్రామ సర్పంచ్ ఏషమల్ల సుశీల సామేల్ అన్నారు.శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను, చేసిన అభివృద్ధిని, చేయబోయే మంచి పనులను ఇంటింటికి వివరిస్తూ ప్రతి ఒక్క అక్క, చెల్లెకి, అన్నకు, అవ్వకు ,మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని గాదరి కిషోర్ కుమార్ ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యే కావాలని ముక్తకంఠంతో తెలియజేస్తూ గ్రామంలోని మహిళా మణులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కలకోట్ల ఎలేజర్, గ్రామ శాఖ అధ్యక్షుడు జటంగి రవి, మండల శాఖ ఉపాధ్యక్షులు మల్యాల రాములు, సృజన్ కుమార్ ,మల్యాల వీరయ్య, లింగయ్య, అవిలయ్య, రాములు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : నవంబర్ 30న జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ నాయకులు సంయుక్తంగా మున్సిపాలిటీ పరిధిలోని 15వ బూత్ 314 వ వార్డు బీసీ కాలనీలో ఇంటింటికి ప్రచారంలో తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి, మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు.గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, కౌన్సిలర్ పత్తేపురం సరిత, సందీప్‌నేత,ఫత్తేపురం త్రిశూల్,గిలకత్తుల నాగరాజు, భూక్యా విజయ్, అనగందుల, మల్లేశ్,. అక్కేనపల్లీ ఉపేందర్, మహేశ్,సర్దార్, అడ్డబొట్టు చారి పాల్గొన్నారు.

మద్దిరాల: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు దుగ్యాల రఘురాం అన్నారు.శనివారం మండలంలోని రెడ్డిగూడెంలో గ్రామ శాఖ అధ్యక్షుడు యాకయ్యా, ఎంపిటిసి నాగెల్లి శ్రీలత శ్రావణ కుమార్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో నాయకులు తాందారి ప్రతాప్ గౌడ్,బెడద వెంకన్న చాపల వెంకన్న,మాజీ సర్పంచ్ దగ్గుల వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలో ని ఎమ్మెల్యే నివాసంలో మద్దిరాల మండలం పొలుమల్ల గ్రామానికి చెందిన బీఎస్పీ మద్దిరాల మండల అధ్యక్షుడు పాల్వాయి ఉపేందర్ నాయకులు కొండ శేఖర్, పాల్వాయి ప్రకాష్, అంబేద్కర్, మహేష్, రాంబాబు, సురేష్, వెంకటేష్ వారితో పాటు పలువురు నాయకులు మరియు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట అంజి యాదవ్, మహేష్, హరీష్, యాదవ్, వెంకటేష్, ఉమేష్, మధు, అశోక్, హేమంత్, సందీప్, రాజశేఖర్ వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు నాయకులు మహేశ్వరం సందీప్‌నేత పాల్గొన్నారు.

పార్టీ మారడం నా వ్యక్తిగతం

● చాంద్ ఖాన్

నవతెలంగాణ-బీబీనగర్



కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీకి మారడం నా వ్యక్తిగత విషయమని దీనికి కార్మిక సంఘం ఐఎన్టీయూసీకి ఎలాంటి సంబంధం లేదని హిందుస్థాన్ సానిటరీ వేరు కార్మిక అధ్యక్షుడు ఎండి చాందుఖాన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి తనను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు పత్రికాముకంగా చెప్పడం సరికాదని అన్నారు. వారు తమ స్వార్థ రాజకీయం కొరకు తనను వాడుకుంటున్నారని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో జరిగిన కార్మిక సంఘం ఎన్నికలలో తనకు అన్ని పార్టీల కార్మికులు నాయకులు అండదండలతోనే గెలిచానన్నారు. తనను ఐఎన్టీయూసీ యూనియన్ నుంచి సస్పెండ్ చేస్తే అధికారం కేవలం యూనియన్ రాష్ట్ర సెక్రటరీకి మాత్రమే ఉంటుందని తెలిపారు. తాను త్వరలో జరగబోయే యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ కార్మిక యూనియన్ తరపున పోటీ చేస్తానని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రదర్శనలు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బొమ్మలరామారం మండలానికిమంత్రి హరీష్ రావు సత్యవతి రాథోడ్కార్యక్రమానికి తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని బిఆర్ఎస్ నాయకులకు కోరారు. రాజాపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటీయాలని కోరారు. రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రేగు సిద్దులు, బిల్ల శ్రీనివాసులు, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, ఎడ్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్ర గోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, చింతల దాస్, బిళ్ళకుదురు రాజు, సట్టు సిద్ధులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ బిల్లకుదురురు రాజు, ఎర్ర గోకుల కృష్ణ, సకినాలు ఉపేందర్ గుంటి, రాజయ్య,సిరి రంగ మహేష్ గజ్జల రాజు కోయ బాలరాజు చింతల కోటయ్య గుర్రం బాబులున్నారు.

అనిల్ కుమార్ రెడ్డి గెలవాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలవాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో ఇండియా మిషన్ కాంపౌండ్ లో ఇండియా మిషన్ పాస్టర్ల ప్రార్థనలు, పిన్నింటి స్టాన్లీ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ దైవజనులు పిన్నింటి స్వామిదాసు, రెవరెండ్ డా సునీల్, కే పిన్నింటి, ఐ ఎం ఐ ప్రెసిడెంట్ రెవరెండ్ మోసెస్, రెవరెండ్ జూడ, రెవరెండ్ దినకర్ రెవరెండ్ సాల్మన్ లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో 50 మంది చేరిక

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులోని బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50 మంది శనివారం మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓట్లు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో తొర్పునూరి బాబుగౌడ్, మల్లేశ్‌గౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, శ్రీను, వెంకటేశ్‌గౌడ్, అచ్చయ్య, రాము, బొల్లోజు విశ్వరూపంచారి, బోదుల లింగస్వామి, ఎర్రసాని శ్రీను, ఉష్కాగుల వెంకటేశ్‌గౌడ్, నర్సింహాగౌడ్, బెదరకోట వెంకటేశం, మార్గం రాజుయాదవ్, తొర్పునూరి చంద్రయ్యగౌడ్, కల్లెం నాగరాజు, చొల్లేటి మల్లేశ్, చౌహాన్, శ్రీను, ఎస్‌కె.షరీఫ్, ఎమ్‌డి.ఖాదర్, చెరుకు శివాజీగౌడ్, బొల్లోజు ప్రశాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుల్తాన్ రాజు, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, తొర్పునూరి నర్సింహాగౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, చెవగోని వెంకటేశ్‌గౌడ్, గుణమోని మల్లేశ్‌యాదవ్, సాయి, అంజయ్య పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్స్ పరిశీలన

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది, పీఓ, ఏపీఓ, ఓపీఓ, సూక్ష్మ పరిశీలకుల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి పరిశీలించారు. శనివారం ఎస్‌వీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన ఉద్యోగులు వినియోగించుకుంటున్న ఓటు హక్కు సరళిని వారు పరిశీలించి పలు సూచనలు చేశారు.ఫెసిలిటేషన్ సెంటర్లలో ఏర్పాట్ల గురించి ఆర్డీవో వీర బ్రహ్మాచారిని అడిగి తెలుసుకున్నారు.ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఇతర జిల్లాల వారికి ఏర్పాటు చేసిన మూడు ప్రజలు ఫెసిలిటేషన్ సెంటర్లలో వారి యొక్క ఓటును వినియోగించుకున్నారు సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం ఎల్బీనగర్ నియోజకవర్గం సీఐ రాజశేఖర్,సంగారెడ్డి నియోజకవర్గ డీపీఆర్ఓ రమేష్‌కుమార్, ఖమ్మం నియోజకవర్గం సీసీఎస్ సీఐ నాగార్జున,యల్లారెడ్డి, ఎస్సై రవీందర్ నకిరేకల్ నియోజకవర్గాలలో ఉన్న తమ ఓట్లను సూర్యాపేటలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో తమ ఓటు వేశారు..ఈ కార్యక్రమంలో సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, చివ్వెంల తహసీల్దార్ రంగారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుముఖ పోరులో గెలుపు ఎవరిదో!

- మునుగోడుపై ఎవరిదీ మా వారిదే
- తగ్గేదేలే అన్నట్టుగా ఎత్తుకు పై ఎత్తులు
- గెలుపు ఓటములకు డబ్బులే కీలకం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు నియోజకవర్గంలో బహుముఖ పోటీ నెలకొంది.ప్రధానంగా బీఆర్ఎస్,కాంగ్రెస్,బీజేపీ, సీపీఐ(ఎం) అభ్యర్థుల మధ్య పోటీ ఉండనున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.మునుగోడు ను కైవసం చేసుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు ఎత్తుకు పైఎత్తులేస్తున్నారు. మునుగోడు గెలుపు పై టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరో మారు గులాబీ జెండా ఎగురుతుంది అని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ జెండానే ఎగురుతుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,బిజెపి పాగా వేస్తుందని చలమల కృష్ణారెడ్డి ఎవరికి వారే ధీమాగా ఉన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి బిజెపి నుంచి వచ్చి కాంగ్రెస్ లో పోటీ చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించేందుకు లో లోపల ప్రణాళికలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.కాంగ్రెస్ లో తనకున్న పరిచయాల వల్ల అత్యధిక



ఓట్లను చీల్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. టిఆర్ఎస్ అసమ్మతి వాదులు, బిజెపిలో తనకున్న పరిచయాలను కూడగట్టుకుని ఓటు బ్యాంకు పెంచుకునేందుకు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రయత్నిస్తుండగా 9 ఏండ్ల పాలనలో వివిధ పథకాల వల్ల లబ్ధి పొందిన లబ్ధిదారులు,కార్యకర్తల ఓట్లు చీలకుండా చూసుకోవడం తో పాటు ఇటీవల కాంగ్రెస్ కు రాజీనామా చేసి టిఆర్ఎస్ లో చేరిన మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కూతురు పాల్వాయి స్రవంతి ద్వారా కాంగ్రెస్ ఓట్లను రాబట్టుకునేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిల మధ్య నువ్వా నేనా అనే విధంగా పోటీ నెలకొంది.బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి తనకున్న పరిచయాల వల్ల కాంగ్రెస్ ఓట్లను చించడంతోపాటు,కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరిన పాల్వాయి స్రవంతి కాంగ్రెస్ ఓట్లను చీల్చినట్టయితే బీఆర్ఎస్ కు ఉపయోగం జరుగుతుందని ఆ పార్టీల నేతలు లెక్కలు వేస్తున్నారు.ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు తగ్గేదేలే అనే రీతిలో ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు.హైప్ కోసం పక్క పార్టీల వారికి కండువాలు కప్పడం, ప్రలోభాలకు గురిచేయడం జరుగుతుంది.తగ్గేదేలే అన్నట్టుగా ప్రచారాలు,రోడ్షో చేయడంలో జన బలం చూపిస్తున్నారు. ప్రచారాలు,పార్టీ ఫిరాయింపులపై ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే ఓటర్లను ఏ విధంగా తమవైపు మలుపుకోవాలనే దానిపైదృష్టి సారిస్తున్నారు. ఇప్పటివరకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లకు నేరుగా ఇచ్చిందేమీ లేదు.రోజు కండవాలు కప్పుకొని జండాలు పట్టుకొని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసే బూతు కమిటీ ఇన్చార్జిలకు ముఖ్య కార్యకర్తలకు మాత్రం రోజువారి కూలీ తో పాటు రెండు పూటలా భోజనం రాత్రి మందు పోస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.భారీ బహిరంగ సభలకు రోడ్షోలకు తరలించే జనాలకు మాత్రం ఆరోజు కూలి రూ.200ల నుంచి300 వరకు చెల్లించినట్లు ప్రచారం జరుగుతుంది.ఎన్నికల సందర్భంగా ఇప్పటివరకు ఎలాంటి లబ్ధి పొందని ఓటర్ల ను తమ వైపు ఎలా మరల్చుకోవాలనే దానిపైనే అభ్యర్థులు ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికలకు ముందు రోజు ఓటర్లకు అందజేసే డబ్బులు గెలుపు ఓటములను ప్రభావితం చేయ గలుగుతాయనే అంచనాకు ఆయా పార్టీల అభ్యర్థులు వచ్చినట్టు తెలుస్తుంది. ఓటర్లకు నేరుగా డబ్బులు అందితే తప్ప ఓట్లు పడవనే మరో అంచనా అభ్యర్థుల్లో ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది.డబ్బుల పంపిణీ పై కిందిస్థాయి నాయకులు నమ్మితే నట్టేట మునగడం ఖాయమనే మరో అంచనా అభ్యర్థుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఓటర్లకు డబ్బు పంపిణీ పైనే అభ్యర్థులు తల మనకలవుతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా బీజేపీ,బీఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు చలమల కృష్ణారెడ్డి,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హైపు కోసం కండువాళ్ళు కప్పి పార్టీకి ఆహ్వానించిన నాయకులకు కార్యకర్తలకు ఇస్తామన్న డబ్బులు ఒప్పుకున్నంత ముట్ట చెప్పలేదని ప్రచారం జరుగుతుంది.పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నాయకులు కార్యకర్తలు ఆఖరి క్షణంలో ఆయా పార్టీలకు పని చేస్తారో లేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది.డబ్బుల పంపిణీ బాధ్యతలు అప్పజెప్పకపోతే తమ పరిస్థితి ఏంటి అని రోజు ప్రచారాలకు తిరుగుతున్న కార్యకర్తలు ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్నారు. అభ్యర్థులకు పరీక్ష సమయం దగ్గర పడింది. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో మునుగోడును ఎవరు వారిస్తారో వేచి చూడాల్సి ఉంది.

సీపీఐ(ఎం)అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని వాయలపల్లి గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు చింతకాయల నరసింహ మాట్లాడారు.రోజు ప్రజల కోసం పోరాడే దోనూరు నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కుక్కల అంజయ్య,కుక్కల లింగయ్య,కోల పుల్లయ్య, చింతకాయల లింగస్వామి,చింతకాయల సత్తయ్య,పర్సనబోయిన అంజయ్య చింతకాయల నరసింహ,ఓదేర్ల నరసింహ,గుంతోజు బ్రహ్మచారి తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేసే సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని మునుగోడు ఎమ్మెల్యేగా గెలిపించాలని చిన్న కొండూరు ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఆదిమూలం నందీశ్వర్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్న కొండూరు మాజీ ఎంపిటిసి ఎలుకరాజు యాదగిరి, చెరుకు అడవయ్య,గడగట్టి జంగయ్య,తూర్పునూరి జంగయ్య,ఎస్.కె ఇబ్రహీం,మల్లయ్య,చీమకండ్ల శ్రీరాములు,తీగుళ్ల బాలయ్య,పోట్ట సాయికుమార్, చక్రం శీను,బొందయ్య లింగస్వామి,సోయల్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు గాయిత్రి సస్పెన్షన్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు బీబీనగర్ మండలం వెంకిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ జి గాయత్రిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం నాడు రాయగిరి లోని విద్యా జ్యోతి హైస్కూలులో జరుగుతున్న రెండవ విడుత ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి ఉదయం 9.00 గంటలకు హాజరు కావలసివుండగా ఆమె 2 గంటలు ఆలస్యంగా శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆలస్యానికి కారణములు అడిగితే అల్ప కారణాలు తెలుపుతూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇవ్వడం జరిగిందని, ఆమె ఎన్నికల విధుల పట్ల బాధ్యతగా లేదని అట్టి ఉత్తర్వులలో పేర్కొంటూ సివిల్ సర్వీసెస్ రూల్స్ 1991 ప్రకారం నిబంధన 8 లోని సబ్ రూల్ (1) ప్రకారం ఆమెను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలములో ముందు అనుమతి లేకుండా ఆమె హెడ్క్వార్టర్స్ దాటి వెళ్లరాదని అట్టి ఉత్తర్వులలో పేర్కొన్నారు.

'పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలి'

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



భువనగిరి నియోజకవర్గం లో ప్రతి పల్లెను ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చూసి భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సింగల్ విండోచైర్మెన్ కందాల భూపాల్ రెడ్డి కోట మల్లారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇంటింటి బీఆర్ఎస్ నాయకులతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ కు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావుల శేఖర్ రెడ్డి నోముల ఉపేందర్ రెడ్డి వెంకటేశంవెంకటేశంపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి



నవభారత్ యూత్ అసోసియేషన్ ఓటర్ అవేర్నెస్ ప్రెస్ మీట్ భువనగిరి దీప్తి కాన్ఫరెన్స్ హాల్లో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ నిర్వహించడం జరిగింది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా యువత మనం వేసే ప్రతి ఓట్లు మన ఐదు సంవత్సరాల భవిష్యత్తు ఉందన్న విషయం మర్చిపోవద్దు భువనగిరి ఆలేరు ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ సమర్థులే గెలిచినా ఓడిన అభ్యర్థులందరూ కూడా జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్,రాజశేఖర్ రెడ్డి, అగ్రి అవినాష్, వినయ్, విశాల్ రెడ్డి,రంగా హరీష్, గణేష్ మణిందర్,సతీష్, నవీన్,సత్య సాయి, సతీష్ యాదేశ్ పాల్గొన్నారు.

'గొంగిడి సునీత గెలుపు ఖాయం'

నవతెలంగాణ-రాజాపేట



రానున్న ఎన్నికలలో ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 50 వేల మెజార్టీతో గెలుపు ఖాయమని గొంగిడి యువసేన నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ అస్గర్ పాష పేర్కొన్నారు . శనివారం రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలు, ఆలేరు నియోజకవర్గానికి 500 కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులు మూడోసారి గట్టెక్కించి తిరుగుతాయని పేర్కొన్నారు. రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్టు ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి నవీన్ కుమార్ ,జానకి రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి రవి, భూపతి బాలరాజు,భూపతి కిషన్ ,శ్రవణ్ కుమార్ రెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తిశక్తులుగా విశ్వకర్మీయులు

- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ-సూర్యాపేట

విశ్వబ్రాహ్మణ సమాజం 60 ఏండ్లుగా ఎదుర్కుంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగానే జరుగుతున్నాయని తెలంగాణ సాహిత్య అకాడమీచైర్మెన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు.శనివారం సూర్యాపేటకు విచ్చేసిన జూలూరు గౌరీశంకర్‌ను విశ్వబ్రాహ్మణ సంఘనాయకులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల జీవితాలను బాగు పరిచి, వారి జీవన ప్రమాణాలను పెంచే పని తెలంగాణ రాష్ట్రం వచ్చాకనే మొదలయ్యిందని చెప్పారు. బడుగు వర్గాలకు అండగా నిలిచిన కేసీఆర్‌కు విశ్వకర్మీయులు అండదండగా నిలవాలని కోరారు. తరతరాలుగా చేస్తున్న వృత్తిపనులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించినప్పుడే విశ్వకర్మీయులు ఆర్థికంగా స్థిరపడతారని చెప్పారు. తెలంగాణ అవతరణ తర్వాత విశ్వకర్మీయుల జీవితాలలో మార్పులు తెచ్చే పని మొదలయ్యిందన్నారు. నేత, గీత కార్మికులకు ఇస్తున్నట్లుగా 50 ఏళ్ళు దాటిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ స్కీమ్ వర్తింపచేసేందుకు విశ్వకర్మ చేతివృత్తుల వారికి ఉచిత కరెంట్ ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి, కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కట్టోజు గోపి, జిల్లా కోశాధికారి కేశవరావు, కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు జనగాం వీరాచారి , బైరోజు లింగాచారి, బైరోజు ఉపేంద్రచారి, పోతుగంటి శ్రీనివాసచారి, జిల్లా నాయకులు మామిళ్ళపల్లి ఉపేంద్రాచారి, పర్వతం శ్రీధర్, సున్నోజు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం భారతీయుల ఆది గ్రంథం

నవతెలంగాణ -హుజూర్ నగర్

రాజ్యాంగం భారతీయుల ఆది గ్రంథం అని సీనియర్ సివిల్ జడ్జ్ జిట్ట శ్యాం కుమార్ అన్నారు శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు వివిధ మతస్తులు భగవద్గీత ఖురాన్ గురుగ్రాంథ సాహెబ్ ఆగమ సూత్రాలు తదితర మత గ్రంధాలు తమ తమ గ్రంధాలను ప్రాతిపదికన తీసుకొని అనుసరిస్తున్నాయన్నారు అదేవిధంగా కులాలకు మతాలకు అతీతంగా భారతీయులందరూ భారత రాజ్యాంగాన్ని తమ ఆది గ్రంథం గా పరిగణిస్తూ దానికి విధేయుడై జీవనం కొనసాగిస్తున్నారన్నారు డిసెంబర్ 26 1949 రాజ్యాంగ రూపకల్పన చేయబడింది అన్నారు వివిధ దేశాలలో రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేసిన తదుపరి భారత రాజ్యాంగం రూపకల్పన జరిగిందన్నారు రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని రాజ్యాంగం ద్వారా పౌరులకు సంక్రమించిహక్కులను ఆయన ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు కుక్కడపు బాలకృష్ణ ఉప్పల గోపాల కృష్ణమూర్తి ఎమ్మెస్ రాఘవరావు లతీఫ్ ఆర్ వెంకటేశ్వర్లు పి వీరయ్య శంకర్ నాయక్ పారా లీగల్ సిబ్బంది పాల్గొన్నారు.

'చెయ్యి గుర్తుకు ఓటేయాలి'

నవతెలంగాణ-రామన్నపేట



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం చెయ్యి గుర్తుకు ఓటు వేసి మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవాలని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వేముల విప్లవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేముల వీరేశం మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈఈ ప్రచారంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపిటిసి మొహమ్మద్ రెహాన్, మండల కాంగ్రెస్ నాయకులు జేల వెంకటేశం, మొహమ్మద్ నాజర్, రామిని రమేష్, మహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం, గురుకు శివ, మొహమ్మద్ మెహబూబా అలీ, షబ్బీర్, గొలుసుల ప్రసాద్, గోదాసు భాస్కర్, శీను, గోవర్ధన్, మోటే రమేష్, మోటే మహేష్, బర్ల స్వామి, కృష్ణ, సాల్వేరు ప్రవీణ్, రమేష్, మహమ్మద్ రిజ్వాన్, ముహమ్మద్ జానీ, లవణం సాయి, ముహమ్మద్ అజార్, చారి తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ కొట్టనున్న పైళ్ల శేఖర్ రెడ్డి



● రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ- భువనగిరి

భువనగిరి శాసనసభ్యులు మూడవసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టనున్నారని ఆరోగ్యశాఖ రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు శనివారం రాత్రి 9 గంటలకు శాసనసభ్యులు బి ఆర్ ఎస్ అభ్యర్థి ఐల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ భువనగిరిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి చాలా మంచి వ్యక్తిని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కర్ణాటకలో వచ్చిన తర్వాత ఐదు గంటల కరెంటు మాత్రమే ఇస్తుందని మన దగ్గర 24 గంటల కరెంటు ఉందని తెలిపారు. శనివారం 6 బిఆర్ఎస్ సభలలో పాల్గొన్నానని ఎక్కడ చూసినా ప్రజల ప్రభంజన సునామి కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ వాళ్ళ మీటింగ్లకు మాత్రం ఖాళీ కుర్చీలు కనబడుతున్నాయని వారు వాటికే మాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మూడు గంటల విద్యుత్ చాలు అని అంటున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ 5 గంటల కరెంటు ఇస్తామని కుండబద్దలు కొట్టిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. గతి లేని సంసారం చేయవచ్చుగాని శృతి లేని సంసారం చేయరాదని తెలంగాణలో సామెత ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య శృతి లేదన్నారు. ఈ జిల్లాలో కోమటిరెడ్డి కి జానారెడ్డికి ఉత్తంకుమార్ రెడ్డి మధ్య విభేదాలు ఉన్నాయని తెలిపారు. అన్నదాతల అంటే కెసిఆర్ కు ప్రాణం అని తెలిపారు. అందుకే వాళ్లకు రైతు బంధు, రైతు బీమా నిరంతర విద్యుత్తు పథకాలను తీసుకొచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎరువుల కోసం చెప్పులతో క్యూలైన్ కట్టేవారని ఎద్దేవా చేశారు. కరెంటు కోత దొంగ కరెంటు విషయాలు మీకు తెలుసునని తెలిపారు పాములు తేళ్లు, కరెంటు విద్యుత్ శాఖలతో రైతులు మృతి చెందిన సంఘటనలు మన కళ్లముతోనే ఉన్నాయన్నారు. మరోసారి కటిక చీకట్లోకి వెళ్లకుండా ప్రజలు బిఆర్ఎస్కు ఓటు వేయాలని కోరారు. రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ అడ్డుపడ్డదని వాళ్లకు చెప్పేపెట్టు లాగా హైకోర్టు తీర్పు చెప్పిందన్నారు. అన్నదాతల ఖాతాలో రైతుబంధు డబ్బులు ఈనెల 28న టింగ్ టింగ్ మని పడతాయని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లకు నకల్ చేయడం రాదన్నారు. కేసీఆర్ ఎకరానికి రూ. 16వేలు ఇస్తానంటుంటే కాంగ్రెస్ వాళ్ళు రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్న 15 వేలు మాత్రమే ఆర్థిక సాయం ఇస్తాం అంటున్నారు. ఈ కుట్రలను అన్నదాతలకు గమనించాలన్నారు. భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చాలా మంచి మనిషిని అతనికి ఇంతకంటే పెద్ద పదవి రాయడం ఖాయమన్నారు. పైల శేఖర్ రెడ్డి ముందు వరుసలో కూర్చుంటారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే లాస్ట్ కుర్చీలో కూర్చుంటారని పేర్కొన్నారు. ఇది భువనగిరి ప్రజలకు వచ్చే పదవిని పేర్కొన్నారు. స్క్వేర్ ఫీట్‌కు 80 రూపాయల లంచం కర్ణాటకలో కాంగ్రెస్ తీసుకుంటుందని వాటిని ఢిల్లీకి పంపిస్తామని చెప్తున్నారని తెలిపారు. పిల్లల్లో దగ్గర డబ్బులు వసూలు చేస్తూ అవినీతిలో ఆ పార్టీ కూర్కుపోయిందన్నారు. సూర్యాపేట నల్గొండ బోనగిరి కి మెడికల్



కాలేజీలు అందించామన్నారు. ఢిల్లీకు గులాములైన కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డిలు అక్కడ మీటర్ నొక్కుతున్న ఇక్కడ ఆడుతారని తెలిపారు. బీఆర్ఎస్‌కు మాత్రం తెలంగాణ ప్రజలే హై కమాండ్ అని తెలిపారు .ఢిల్లీ గులాం కు ఓటు వేస్తారో ఇంటి పార్టీకి ఓటు వేస్తారో ఆలోచించాలని కోరారు. కొద్దిసేపు హిందీలో మాట్లాడి గంగా జమున లాగా కలిసి ఉండాలని కోరారు. భువనగిరికి అత్యధిక చిన్న పిల్లల వైద్యశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి నాయకులు జడల అమరేందర్ గౌడ్ కొలుపుల అమరేందర్ లింగం యాదవ్ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యమకారులకు గుర్తింపు కరువు

ఎన్నారై గడ్డంపల్లి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు లేదని, బిఆర్ఎస్ పార్టీ నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని జి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై గడ్డంపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎన్నారై గడ్డంపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 2 వేల మంది కాంగ్రెస్ మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .అనంతరం మాట్లాడుతూ... నాగార్జునసాగర్ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు గుర్తింపు లేదని.. అందుకే హస్తం పార్టీలో చేరాల్సి వచ్చిందని నాగార్జునసాగర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,ఎన్.ఆర్.ఐ గడ్డంపల్లి రవీందర్ రెడ్డిఅన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు జైవీర్ రెడ్డి గెలుపు ఖాయమని గడ్డంపల్లి రవీందర్ రెడ్డి జోస్యం చెప్పారు.కాంగ్రెస్ మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి మాట్లాడుతూ.... గడ్డంపల్లి రవీందర్ రెడ్డి ప్రవాస తెలంగాణ వాదిగా జి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఏర్పాటుతోపాటు నిరుపేదలకు అండగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించిన వ్యక్తి నేడు కాంగ్రెస్ పార్టీలోకి రావడం గర్వకారణమన్నారు. గడ్డంపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ముఖ్యనాయకులు తెర నరసింహారెడ్డి, జగన్ లాల్ నాయక్, గాలి సైదిరెడ్డి, సాంబయ్య, పులి మాల కృష్ణారావు, చేపూరి వెంకట్ చారి,ఉమ మహేశ్వరి,కరమేటి రాజయ్య తదితర గ్రామాల నుంచి 2,500 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అవకాశవాద రాజకీయాలకు చరమగీతం పాడాలి



రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ

అవకాశవాద రాజకీయాలు చేస్తున్న మతోన్మాద బిజెపి, బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి ఆ పార్టీలకు చరమగీతం పాడాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం అన్నారు. శనివారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడ, కుందాభక్షవల్లి, వెలుగువల్లి, వెలుగువల్లి తండా,నర్సింహులగూడం,రాంరెడ్డి పల్లి,తానేదారుపల్లి సరంపేట గ్రామాలలో మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో మునుగోడు సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి గెలుపు కాంక్షిస్తూ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. దోనూరు నర్సిరెడ్డి ని గెలిపిస్తే శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారన్నారు. ముంపు గ్రామాల ప్రజల కోసం స్థల సేకరణ చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. సిపిఐఎం పార్టీ సిఐటియు అనుబంధ రంగాల కార్మికుల,కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ప్రజల మధ్యన ఉంటూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కోసం పోరాడే సిపిఐఎం పార్టీ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐఎం ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గనగోటి వెంకటేష్,మైల సత్తయ్య,సుప్పరి హనుమంతు, పిట్టల రమేష్,తదితరులు,పాల్గొన్నారు.

కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణ, కోడలు ప్రచారం

నవతెలంగాణ-చండూరు



ఘట్టుప్పల మండల కేంద్రం లో బీఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం గట్టుప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రబకార్ రెడ్డి సతీమణి అరుణ కోడలు స్రవంతి వారి కుటుంబ సభ్యులు ఇంటింటికీ మహిళలకు బొట్టు పెట్టి విస్తృత ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్నీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం ఎంపీటీసీలు అవ్వారి గీత శ్రీనివాస్ చేరుపల్లి భాస్కర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య , బొడిగే వెంకటేశం, చిలుకురి ఆంజయ్య , పున్న కిషోర్ , శంకర్ రెడ్డి, జులూరి పురుషోత్తం కుండే వెంకటేష్, మంగ వెంకటేష్, ఈశ్వరప్ప ,చెరుకు మురళి ,శ్రీషేలం ,రాజేష్ ,కర్నాటి వెంకటేష్ ,అశోక్ రెడ్డి ,పెదగాని శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

ఎమ్మెల్యే రవీందర్ కుమార్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



ప్రజలు కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్ పార్టీ తోనే రాష్ట్రంలో సుస్థిర పాలన,సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమని దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రం తోపాటు బాలాజీ నగర్ తండా,మునావత్ తండా,రాంపురం, దుగ్యాల,తిరుమల గిరి,మేడారం ,అంగడి పేట గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 30న జరిగే శాసన సభ ఎన్నికలలో ప్రజలు అలోచించి, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ని గెలిపించాలన్నారు. అర్హులైన పేదలకు రూ.5 లక్షల బీమా, మహిళలకు నెలకు రూ.3వేలు,విడతల వారిగా ఆసరా పించన్లు,రైతు బంధు సహాయం పెంపు, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ, అర్హులైన పేద కుటుంబాలకు రూ. 400 కే సిలిండర్ వంటి జనాకర్షక పథకాలు బీఆర్ఎస్ పార్టీని మూడవ సారి అధికారంలోకి తీసుకొస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ యెల్గూరి వల్లప రెడ్డి ,మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్ యాదవ్,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన

నవతెలంగాణ-చండూరు

చండూర్ మున్సిపల్ పట్టణంలో ప్రచారంలో కి వెళ్ళినప్పుడు బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని, బి ఆర్ ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని జిల్లా రైతుబంధు సభ్యుడు, కౌన్సిలర్ కోడి వెంకన్న అన్నారు. శనివారం చండూరు మున్సిపాలిటీలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి, బిసి బంధు పథకాలు నిరంతరాయంగా కొనసాగే పథకాలని, అర్హులందరికీ దఫాల వారీగా లబ్ధి చేకూరుతుందని వివరించారు. సీఎం కేసీఆర్ అన్ని సామాజిక వర్గాలకు అడగకముందుకే అన్ని చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇప్పటికే చండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం అనేక నిధులు కేటాయించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య, నాయకులు రావిరాల నగేష్, పున్న సైదులు, చిలుకూరి శ్రీనివాసులు, కర్నాట శ్రీనివాస్, గుర్రం రాము, గంజి వేణు, పున్న వెంకటేశం, ఏశాల వీరేశం,మేడిపల్లి శంకర్, చలమల లక్ష్మయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

సుత్తి కొడవ నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, గట్టుపల్ టౌన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలను డబ్బు బలంతో రోజుకొక పార్టీ మారే అభ్యర్థులను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, సీనియర్ నాయకులు ఎండి రబ్బాని,పసుపుల చెన్నయ్య,పెద్దగాని నరసింహ,బొబ్బలి చంద్రయ్య, కురుమతి అబ్బయ్య, ముసుకు బుచ్చిరెడ్డి,కర్నాటి యాదయ్య,కర్నాటి తుకారం తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

కార్తీక మాసం సందర్భంగా నాగార్జునసాగర్ నందికొండ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు10వ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు పార్వతమ్మ దంపతుల ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం పైలాన్ కోదండరామస్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా తిరుమల కొండ మోహన్ రావు మాట్లాడుతు కార్తీకమాసంలో ఆలయంలో ప్రతి ఏటా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైనదని సమారాధన వచ్చే భక్తులను ఇంటికి వచ్చిన అతిథి పరమేశ్వరునివలె భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ 8వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ కొండ అన్నపూర్ణ దంపతులు, కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములు,శివ స్వాములు,ఆంజనేయ స్వాములు,అశేష భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదములను స్వీకరించారు నిరంతరం స్వాములకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ బత్తుల వెంకటేశ్వర్లు ఆదాసు నాగరాణి విక్రమ్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పెళ్లి బృందం వాల్వో బస్సు బోల్తా

● ఒకరు మృతి, 15 మందికి గాయాలు, ముగ్గురు పరిస్థితి విషమం

నవతెలంగాణ- చింతపల్లి

అదుపుతప్పి పెళ్లి బృందం వాల్వో బస్సు బోల్తా పడి ఒకరు అక్కడికక్కడే మరణించగా బస్సులోని 15 మందికి గాయాలుకాగా ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు , పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం.... హైదరాబాదు నుండి వినుకొండ వైపు వెళ్తున్న వాల్వో బస్సుమండలకేంద్రంలోని సాయిబాబా దేవాలయం సమీపంలోకి రాగానే అదుపుతప్పి బోల్తా కొట్టింది.బస్సులో సుమారు 40 మంది ప్రయాణిస్తున్నారు. అందులో చప్పిడి భారతమ్మ (50) అక్కడికక్కడే మృతిచెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహకారంతో



బస్సులోని క్షతగాత్రులను బయటకు తీశారు. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హైదరాబాదు కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు.

వెలిమినేడును మండలం గా ప్రకటించాలి

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడును మండలంగా ప్రకటించాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వెలిమినేడు కు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు, విస్తీర్ణం, జనాభా పరంగా వెలిమినేడును కేంద్రంగా వెంటనే మండలంగా ప్రకటించాలని జాతీయ బీసీ సంఘం జిల్లా కార్యదర్శి కూనూరు గణేష్, మండల సాధన సమితి గౌరవాధ్యక్షుడు దేశబోయిన నర్సింహ్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం వారు సంఘం నాయకులు గోలి సాయిరాం, గోలి సాయి కిరణ్, లోడే భవాని ప్రసాద్, కూరాకుల బాలరాజు, మేడి రాజులతో కలిసి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు

నవతెలంగాణ-మర్రిగూడ

సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అని రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని రాజపేట తండా చౌరస్తాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సీఎం కేసీఆర్ చొరవతోనే కేంద్ర ఎన్నికల సంఘం రైతుబంధు సాయాన్ని పంపిణీ చేసేందుకు అనుమతి ఇచ్చిందన్నారు.ఈనెల 28 నుంచి 70 లక్షల మంది రైతు ఖాతాల్లో రైతుబంధు సాయం జమాకానుందని వెల్లడించారు.రైతుల పట్ల,రైతు సంక్షేమం పట్ల సీఎం కేసీఆర్ కున్న చిత్తశుద్ధి,ప్రేమ మరోసారి రుజువైందని పేర్కొన్నారు.విపక్ష పార్టీలు రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నాయని మండిపడ్డారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి,రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ బండ రమేష్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపి నాయక్,నాయకులు చిలువేరు చిన్న రాములు, ఆంబోతు భీంజి నాయక్, కోన్ రెడ్డి యాదయ్య, కొండాపురం నరేష్, మహమ్మద్ గౌస్ పాషా, కోన్ రెడ్డి ప్రకాష్, రమావత్ తరుణ్ పాల్గొన్నారు.



శ్రావణ కుమార్ రెడ్డి కుటుంబానికి జానారెడ్డి పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తిరుమలగిరి గ్రామ సర్పంచ్ శాగం శ్రావణ కుమార్ రెడ్డి తల్లి శాగం కోటమ్మ గుండె పోటుతో శనివారం ఉదయం అకాల మరణం చెందింది ఈ విషయం తేలుసుకున్న మాజీ సిఎల్పినేత కుందూర్ జానారెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూర్ జయవీర్ వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటా అని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆంగోత్ భగవాన్ నాయక్ ,శాగం రాఘవ రెడ్డి , శాగం పెద్దిరెడ్డి , పుట్లూరి రాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్ రెడ్డి ,పిడిగం నాగయ్య ,కళసాని చంద్రశేఖర్ ,అనుముల అంజి ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కు భారీ షాక్..!

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా తిరుమల గిరి సాగర్ మండలం బిఆర్ఎస్ పార్టీ కి పెద్ద షాక్ తగిలిందని చెప్పవచ్చు నియోజకవర్గం లో ఏ ప్రాంతంలో చూసిన పెద్ద ఎత్తున కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇటీవలనే నియోజకవర్గంలోని పెద్దవూర మండలం పులిచర్ల, ఎర్రగుంట తండా, పోతునూరు,పెద్దవూర మండలానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. వారికి మాజీ మంత్రి జానారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధారముగా ఆహ్వానించారు. అలాగే తిరుమల గిరి సాగర్ మండలం వైస్ ఎంపీపి యడవెల్లి దిలీప్ రెడ్డి, కుడి బుజం, ప్రధాన అనుచరుడు జానారెడ్డి కాలనికి చెందిన దగ్గడ్ బాలు తన 100 మంది అనుచరులతో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం ఇందుర్తి మేటిచందాపూరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ హుస్సేన్ శనివారం పార్టీ మండల కార్యాలయంలో జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, గ్రామ శాఖ ఐతగోని అశోక్ గౌడ్,ఎంపీటీసీ సరిత నగేష్,సీనియర్ నాయకులు ఏరుకొండ లింగస్వామి,అక్రమ్,అజ్జు,లపంగి బిక్షం,దొడ్డి శ్రీను, లపంగి సాయి,తధితరులు పాల్గొన్నారు.



ఓపీఓల శిక్షణా తరగతులను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 30 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియ సందర్భంగా నిర్వహించే విధులపై ఓపిఓలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి కర్ణన్ అన్నారు.శనివారం నల్గొండ పట్టణంలో కెపికె ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఓపిఓ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు...

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న ఓపిఓలు,పోలీస్ సిబ్బంది,మైక్రో అబ్జర్వర్లను జిల్లా కలెక్టర్ కర్ణన్ పరిశీలించారు.

శిక్షణా సందర్భంగా కెపికె.ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పెసిలి టేషన్ సెంటర్‌లో అరు నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన బాక్స్ లలో ఓపిఓ లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు.అదే విధంగా పోలింగ్ విధుల్లో ఉన్న పోలీస్, మైక్రో ఆబ్జర్వర్ లు కూడా ఓటు హక్కు వినియోగించుకున్నరు .పెద్ద సంఖ్య లో క్యూ లో వుండడం తో అదనపు కౌంటర్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రిటర్నింగ్ అధికారి రవి,శిక్షణా అధికారి వెంకయ్య,మ్యాన్ పవర్ నోడల్ అధికారి పార్వతీశ్వర్,తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వెలిమినేడులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆరు గ్యారెంటీల గురించి వివరిస్తూ బొట్టు పెట్టి చేతి గుర్తుకు ఓటు వేసి వీరేశం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అంతటి పారిజాత నరసింహ గౌడ్ ,టి రాజేశ్వరి ,జనగాం మంగమ్మ ,బొంతల చంద్రమ్మ ,అంశల హేమలత, కాటం సత్తయ్య, ఎస్కే జహంగీర్, ఆర్రూరి శివ ,గుర్రం అంజనేయులు ,బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించండి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మూడవసారి అధికారం కోసం టిఆర్ఎస్ ఎన్నికల్లోకి వస్తుందని బిజెపి ప్రజానీకాన్ని మోసం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని ఈ రెండు పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కావలి యాదయ్య, కాశపాక మహేష్, జిల్లా కోకన్వీనర్ గొండ్యాల సైదులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు కల్వకుంట్ల కుటుంబానికి ఏటీఎం లాగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ నాయకులు నంగునూరు రాజు, కె రవి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ ఖాయం

నవతెలంగాణ-మర్రిగూడ

నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని మండల అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్ అన్నారు.శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేశ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య,ఐతరాజు గణేష్, తదితరులు, పాల్గొన్నారు.

